AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aakshithanews | akshithatelugudaily

ఆదివారం, ఆగస్టు 10, 2025 | సంపుటి : 15 సంచిక : 274 | పేజీలు : 9+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
✆ 9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure



## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

### ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** ఆపరేషన్ సింధూర్‌ను పురస్కరించుకొని పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను మిగతా 2లో..

## రాహుల్‌గాంధీకి శరద్‌పవార్ మద్దతు



**న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శరద్ పవార్ తాజాగా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓ ప్రెజెంటేషన్ ద్వారా ఓట్ల దొంగతనం, ఫేక్ ఓటర్ల లిస్ట్ గురించి ప్రస్తావించారు. దీనిపై శరద్ పవార్ తనదైన శైలిలో స్పందించారు. ఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ మిగతా 2లో..



## ఓ వైపు ఏకో థీమ్ పార్క్ మరో వైపు

# ఐకానిక్ టవర్

### హిమాయత్ సాగర్ వద్ద ముఖద్వారం

### ప్రపంచంలోనే ఎత్తైన టవర్‌గా ఐకానిక్ టవర్

### బహుళ ప్రయోజనాలుండేలా మూసీ పునరుజ్జీవం

### అధికారులకు సీఎం ఆదేశం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** మూసీ పునర్జీవం ప్రాజెక్ట్ కు మార్గం సుగమం అవుతుంది. బహుళ ప్రయోజనాలుండేలా మూసీ పునరుజ్జీవం పురుడు పోసుకోనుంది. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే పర్యాటకులను ఆకట్టుకునేలా మూసీ పునర్జీవం ప్రాజెక్ట్ డిజైన్లకై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్ పై గేట్ వే ఆఫ్ హైదరాబాద్ నిర్మించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి, మరోవైపు బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని, అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని ఆదేశం చారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్ మరో వైపు నిర్మించే ఐకానిక్ టవర్ చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని గేట్ వే ఆఫ్ హైదరాబాద్ గా డిజైన్ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఇవాళ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. హైదరాబాద్ కోర్ట్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశంచారు. అందరిని ఆకట్టుకునేలా డిజైన్ సిద్ధం చేయాలన్నారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్ జోన్ గా తీర్చిదిద్ది అందరినీ ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని సీఎం సూచించారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫైఓవర్ కనెక్టివ్ కారిడార్ లా ఉండాలని సూచించారు. విమానాశ్రయం నుంచి నేరుగా గాంధీ సరోవరకు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తైన టవర్ గా నిర్మించాలని ఆదేశించారు. అందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎంత ఎత్తున నిర్మించాలనేది అంచనాకు రావాలని సూచించారు. ఆయా పనులకు రెండు నెలల్లో టెండర్లు పిలిచేలా అధికారులు సన్నద్ధం కావాలన్నారు.

తాగు నీటితో పాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ఉండాలని, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్టు నమూనాలు పరిశీలించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జంట జలాశయాల నుంచి తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వృథా కాకుండా మూసీ పరివాహక మిగతా 2లో..

## సౌర విద్యుత్ ప్లాంట్లతో 6,700 మెగావాట్ల

# ఉత్పత్తి

### ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత

### సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు

### రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఆసక్తి

### సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** సౌర విద్యుత్ ప్లాంట్లతో 6,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమని ఎన్టీపీసీ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ మిగతా 2లో..

## ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

### లిఖితపూర్వక రాహుల్ ఎందుకు ఇవ్వలేదు

### ఎన్నికల సంఘంపై రాహుల్‌కు నమ్మకంలేదు

### అలాంటప్పుడు పదవులకు రాజీనామా చేయండి

### బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** ఓట్ల చోరీ ఆరోపణలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లిఖితపూర్వక అఫిడవిట్‌ను ఇవ్వనందుకు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీకి నమ్మకం లేకపోతే తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఈసీపై నమ్మకం లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల మిగతా 2లో..

## మిలటరీ, సాంకేతిక అంశాలపై రష్యాతో భేటీ



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. మిగతా 2లో..



## పిల్లల సమక్షంలో మోడీ రక్షాబంధన్

02

## నిండుకుండలా హిమాయత్‌సాగర్

### 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల

### భారీ వర్షాలు హైదరాబాద్ అస్తవ్యస్తం

### చెరువులను తలపిస్తున్న రహదారులు

### తెలంగాణకు ఐఎండీ బిగ్ అలర్ట్..

### మరో 4 రోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** కనీవినీ ఎరగని వర్షం. ఈ మధ్యకాలంలో ఇంతటి వర్షం చూడలేదు. దాదాపు శనివారం సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన వర్షం... ఆ తర్వాత తీవ్ర రూపం దాల్చింది. కేవలం రెండు గంటల్లో నగర వ్యాప్తంగా సగటున 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. దీంతో ఉద్యోగాలు, ఇతరత్రా పనులపై బయటకు వెళ్లిన వారికి మొన్నటి రాత్రి కాళ రాత్రి అనే చెప్పాలి. రోడ్డుపై ప్రయాణించిన వారికి పట్టపగలే చుక్కలు కనిపించాయి. గత రెండు మూడేళ్లలో ఈ రేంజ్ వర్షం పడలేదని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో క్లౌడ్ బరస్ట్ కావడంతో ఒక్కసారి వర్షం పడింది. ఇక రాజధానిలో మిగతా 2లో..

## క్విట్ బీజేపీతో దేశానికి రక్ష



### బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు బిజెపి కుట్ర

### మీడియా చిట్‌చాట్‌లో మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** క్విట్ బీజేపీతో దేశానికి రక్ష అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. బిజెపి చర్యలన్నీ ఈ కోవలో భాగంగానే సాగుతున్నాయని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. క్విట్ బిజెపి నినాదంతోనే దేశానికి రక్ష అన్నారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## ఓ వైపు ఏకో థీమ్ పార్క్ మరో వైపు ఐకానిక్ టవర్

(మొదటిపేజీ తరువాయి)
ప్రాంతం ఇరువైపులా అండర్ గ్రౌండ్లో లో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్ నిర్మించే సదుపాయాలు.. అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్ఫర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మూసీ పునర్జీవం ప్రాజెక్ట్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలకు ఉపక్రమించింది.

## ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

(మొదటిపేజీ తరువాయి)
సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ గాంధీ మీడియా ముందుకు వచ్చి నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కానీ రాజ్యాంగబద్ధమైన సంస్థ సాక్ష్యాలు, లిఖితపూర్వక ప్రకటన అడిగితే నిరాకరిస్తారు. అలాగే ఎన్నికల సంఘం నిజాయితీపై ఎలాంటి సందేహం లేదని, సంవత్సరాలుగా నిష్పక్షపాత సంస్థగా పేరు తెచ్చుకుందని సుప్రీం కోర్టు గమనించింది (గతంలోని సుప్రీం కోర్టు తీర్పులను ప్రకారం). రాహుల్ గాంధీ మీకు ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై నమ్మకం లేకపోతే ఒక పని చేయండి. ముందుగా మీరు లోక్‌సభ సభ్యత్వానికి రాజీనీమా చేయండి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూడా రాజీనామా చేయండి. ఎందుకంటే మీరు ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు.రాహుల్ గాంధీ ఓటు ఛోరీ వాదనను అబద్ధమని భాటియా అభివర్ణించారు. అశాంతికర శక్తి రాహుల్ ఇప్పుడు విధ్వంసకుడుగా మారాడని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈసీ అధికారులను బెదిరించడం ద్వారా రాజ్యాంగ సంస్థలపై యుద్ధం మొదలుపెట్టారని భాటియా విమర్శించారు. ఇక కాంగ్రెస్ పాలిత కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామా చేయాలని గౌరవ్ భాటియా అన్నారు. ఎందుకంటే వారి పార్టీ ప్రధాన నాయకులకు ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని అన్నారు. మీకు అనుకూలంగా ఉంటే ఆమోదిస్తారు, అసౌకర్యంగా ఉంటే తిరస్కరించి ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. అలాంటివి పనిచేయవని అని అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ అన్నారు. సాంబా జిల్లాలో సిందూర్ మహా రక్తదాన్ అనే కార్యక్రమాన్ని జాదవ్ ప్రారంభించారు. అనంతరం మీడయాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ప్రజాస్వామ్య పాలనలో ఉందని, ఎన్నికల సంఘం దానికి ముఖ్యమైన స్తంభం. ఎవరైనా తమకు న్యాయం జరగడం లేదని భావిస్తే, వారు సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. ఎన్నికలు సంఘం అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్‌లో ప్రయాణం చేశానని చెబుతున్నారు. ఆయన స్వయంగా తనను తానే ఇబ్బందుల్లోకి నెట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలిచినప్పుడు ఈసీ ప్రశంసించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆరోపణలు మొదలుపెట్టారు' అని జాధవ్ విమర్శించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం



(మొదటిపేజీ తరువాయి)
కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం. మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు. కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బ్యైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు.ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

## 334 రాజకీయ పార్టీలు ఔట్

### బీహార్ ఓట్ల రివిజన్‌ను సమర్థించుకున్న ఇసి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** దేశంలో రాజకీయ పార్టీల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించింది. నిబంధనల ప్రకారం.. ఈసీ వద్ద నమోద్కైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోన్కైనా పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ బరిలోకి దిగకపోవడంతో వాటిపై ఈసీ వేటు వేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని వెల్లడించింది.ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అయి ఉన్నాయి. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతున్నాయి. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ఇదిలావుంటే బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికార పార్టీకి మద్దతుగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని.. 65 లక్షల ఓట్లను తొలగించిందంటూ విపక్ష పార్టీలు ఆరోపించాయి. పార్లమెంట్ వేదికగా ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. అంతేకాకుండా ఇటీవల ఢిల్లీ వేదికగా రాహుల్‌గాంధీ ప్రత్యేక విందు ఏర్పాటు చేసి ఓట్ల కుట్రపై ప్రజెంటేషన్స్ ఇచ్చారు. తాజాగా ఇదే అంశంపై ఎన్నికల సంఘం స్పందించింది. బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై రాజకీయ పార్టీలు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు గానీ అభ్యంతరాలు సమర్పించలేదని వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రకటించిన దగ్గర ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదని పేర్కొంది. జూల్కె 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీహార్‌లో జరుగుతున్న ఓట్ల ప్రత్యేక సర్వేపైనే సభలో ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం వాయిదాల పర్వం కొనసాగుతోంది. అయితే ఈ ఆరోపణలను ఈసీ ఖండిరచింది. అనర్హుల్కెన ఓటర్ల పేర్లనే తొలగిస్తున్నట్లు ఇసి ప్రకటించింది.

## పిల్లల సమక్షంలో మోడీ రక్షాబంధన్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ప్రధాని నరేంద్రమోదీ రక్షా బంధన్ వేడుకలను విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులతో కలిసి జరుపుకొన్నారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో శనివారం ఉదయం 7 గంటల సమయంలో పలువురు విద్యార్థులు, బ్రహ్మకుమారి సభ్యులు మోదీకి రాఖీ కట్టారు. అనంతరం మోదీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే. అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకొని దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. 'సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ విరీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.



# క్విట్ బీజేపీతో దేశానికి రక్ష

(మొదటిపేజీ తరువాయి)
మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డ్కె నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎలక్షన్ కమీషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్య ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్య కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర
మీడియా చిట్‌చాట్‌లో మహేశ్‌కుమార్ గౌడ్

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. ప్రజలు కూడా నేరుగా వచ్చి కలుస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో విరీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి.

కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి చిత్తశుద్ధి ఉంటే ఢల్లీలో ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హావిరీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు.

# నిండుకుండలా హిమాయత్‌సాగర్

(మొదటిపేజీ తరువాయి)
నాలాల కెపాసిటీ 2 సెంటిమీటర్ల వర్షం వరకు తట్టుకునేలా ఉన్నాయి. ఇప్పటికీ వాటిని ఎక్స్ పాండ్ చేయలేదు. ఒక మొన్న గురువారం ఒక్కసారిగా అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లన్ని నదులను తలపించాయి. ముఖ్యంగా ఆమీర్ పేట మెట్రో కింద బస్సులు మునిగిపోయేంత నీళ్లు చేరాయి. ఒక్క ఆమీర్ పేట మాత్రమే కాదు.. యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్, మలక్ పేట, కందికల్ గేట్, రాజన్నబావి, హైటెక్ సిటీ, ఛత్రినాక, అంబర్ పేట, గాంధీ నగర్, సికింద్రాబాద్ సహా పలు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఇక బయటకు వాహనాలపై వెళ్లిన టూ వీలర్స్ వాళ్లకు చుక్కలు కనిపించాయనే చెప్పాలి. చాలా మంది బండ్ల సైలెన్సర్ లోకి నీళ్లు చేరడంతో బండి ముందుకు పోలేని పరిస్థితులు నెలకున్నాయి. దీంతో కొంత మంది బండ్లను అక్కడే ఒదలేసి ఆటోలను, క్యాబ్ లను ఆశ్రయించి బతుకు జీవుడా అంటూ ఇంటికి చేరారు. సాధారణ రోజుల్లో ఇంటికి చేరుకోవడానికి పట్టే సమయం కన్నా.. మూడు నాలుగు గంటలు సమయం ఎక్కువే పట్టింది. నిన్న కూడా హైదరాబాద్ లో సరూర్ నగర్ లోని విరాట్ నగర్ లో దాదాపు 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అటు సంతోష్ నగర్ లోని ఖలేందర్ నగర్ లో 6.3 సె.మీ వర్షపాతం నమోదు అయింది. ఎల్బీ నగర్, చాంద్రాయణ గుట్ట, కందికల్ గేట్, ఉప్పుగూడ, బేగం బజార్ ప్రాంతాల్లో 3 సెంటీమీటర్ల నుంచి 4.5 సెం.మీ వర్షపాతం నమోదు అయింది. ఇక రాబోయే 4 రోజుల్లో ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడబోతున్నాయని



వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించింది. వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అటు కృష్ణ నగర్ వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. యూసుఫ్ గూడా సర్కిల్ లోని కృష్ణానగర్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి పర్యటించారు. భారీ వర్షం వచ్చినప్పుడు తమ ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని మంత్రుల దృష్టికి తీసుకొచ్చిన స్థానికులు. ఓ బాధితుడు మంత్రి వివేక్ కాళ్ళు పట్టుకుని తమను ఆదుకోవాలని ప్రాధేయపడ్డాడు. నాలాలు పునః నిర్మాణం ,అభివృద్ధి పనులు, డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు పనులు పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయని స్థానికులకు తెలిపారు. పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్థానికులు సహకరించాలనీ కోరారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాల వలన మూసీ నదికి వరద పోటెత్తుతుంది. మరోవైపు మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న హైదరాబాద్ జంట జలాశయాల్లో ఒకటైన హిమాయత్ సాగర్ లో అంతకంతకు నీటి మట్టం పెరుగుతుంది. జలాశయాల్లో నీటిమట్టం పెరగడంతో అప్రమత్తమైన అధికారులు నిన్న నాలుగు గేట్లు ఒక ఫీట్ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఐదో గేట్ కూడా ఎత్తి నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళుతుండడంతో రాకపోకలు నిలిపివేశారు. రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుంచి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ, కిస్మత్‌పూర్ బుద్వేల్ నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల వద్ద కూడా సెల్ఫీలు దిగడానికి ప్రజలు రావొద్దని పోలీసులు సూచిస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. చాలా యేళ్ల తర్వాత హిమాయత్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ కు చేరుకుంది. అటు మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అటు హిమాయత్ సాగర్, మూసీ, ట్యాంక్ బండ్ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మళ్లీ భారీ వర్షాలు పడితే.. లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు అనాల్సిందే.

## మిలటరీ, సాంకేతిక అంశాలపై రష్యాతో భేటీ

(మొదటిపేజీ తరువాయి)
తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.



## సౌర విద్యుత్ ప్లాంట్లతో 6,700 మెగావాట్ల ఉత్పత్తి

(మొదటిపేజీ తరువాయి)
ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## రాహుల్‌గాంధీకి శరద్‌పవార్ మద్దతు



(మొదటిపేజీ తరువాయి)
సమగ్రంగా పరిశీలించాలని, ఇది చిన్న విషయం కాదన్నారు. వాటిలో కర్ణాటక, మహారాష్ట్రలలో ఎన్నికలు లేకపోయినా, దేశవ్యాప్తంగా పద్ధతిగా జరిగే ఎన్నికల మీద ఇలాంటి అంశాలు ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఈ విషయాలను ప్రస్తావించే ముందు స్పష్టమైన అధ్యయనం చేశారని పవార్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై తిరిగి 25% నుంచి 50% వరకు దిగుమతి సుంకాలు పెంచే ప్రతిపాదన చేయడం పట్ల శరద్ పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్‌పై ఒత్తిడి తేవాలనే ప్రయత్నం అని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ విధానాల్లో మన దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన స్వరం పెంచారు. పాకిస్తాన్ శత్రువులా మారింది, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకతో సంబంధాలు అంత మంచిగా లేవన్నారు. మనం ఈ సంబంధాలను మెరుగుపరచుకోవాలన్నారు. ప్రధాని మోదీ ఈ విషయాలను పట్టించుకోవాలని పవార్ హితవు పలికారు. అజిత్ పవార్‌తో శరద్ పవార్ కలిసి కనిపించడం, ప్రత్యేకించి కుటుంబ వేడుకల్లో కలసి కనిపించడం రాజకీయంగా కొత్త చర్చకు తావిచ్చింది. ఇటీవల ముంబ్కెలో జరిగిన యుగేంద్ర పవార్ నిశ్చితార్థ వేడుకలో శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కలిసి పాల్గొన్నారు. దీంతో శివసేన బీజేపీ కూటమికి శరద్ పవార్ మద్దతు ఇవ్వబోతున్నారా? అనే చర్చ మొదల్కెంది. కానీ శరద్ పవార్ తన పాత ధోరణి గురించి స్పష్టం చేశారు. బీజేపీకి ఎప్పటికీ మద్దతు ఇవ్వనని, రాజకీయాల్లో తన సిద్ధాంతాలకే కట్టుబడి ఉంటానని మరోసారి గుర్తు చేశారు.

# మానవత్వం లేని బీజేపీ




**గాజాలో మారణహోమానికి మతం రంగు పులిమే చర్యలు**

**శాంతి ర్యాలీపై బీజేపీ నేత సుధాకర్రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం**

**ప్రజలను తప్పుదోవ పట్టించేలా చౌకబారు రాజకీయాలు**

**భారత విదేశాంగ విధానానికి భిన్నంగా మోడీ వైఖరి**

**విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు సున్నా, పువ్వాళ్ల, దండి, పగడాల, గోకినేపల్లి,**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పాలస్తీనాలో ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణ హెరీమాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతిని కోరుతూ ఈనెల 7వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన శాంతి ర్యాలీకి అపూర్వ జనాదరణ రావటాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అఖిలపక్షాల నేతలు సీపీఐ(ఎం) సీపీఐ సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శులు సున్నా నాగేశ్వరరావు దండి సురేష్ గోకినేపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ అన్నారు. మానవత్వాన్ని మరిచి బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి శాంతి ర్యాలీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత దారుణమైన మారణ హెూమాన్ని గాజాలో ఇజ్రాయిల్ సృష్టిస్తోందన్నారు. ఇప్పటికే 80 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినా మానవత్వం లేకుండా బీజేపీ వ్యాఖ్యలు చేస్తుండటాన్ని ఖండించారు. ఖమ్మంలోని సీపీఐ(ఎం) జిల్లా కాద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు మాట్లాడారు.

**బీజేపీకి మనస్సు...మానవత్వం లేదు**

బీజేపీర్ మనస్సు మానవత్వం లేదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచశాంతిని కాంక్షిస్తూ ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తే బీజేపీ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి ఓట్ల కోసం ప్రచారమంటూ చౌకబారు వ్యాఖ్యలు చేయటం అర్థరహితమని ఖండించారు. దేశం రాష్ట్రం జిల్లాలో ఉన్న సమస్యల్లో వేటిపై బీజేపీ పోరాటాలు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయటంలో కమ్యూనిస్టులను మించిన పార్టీలు ఏవైనా ఉన్నాయా అన్నారు. ఇజ్రాయిల్ మారణహెూమంలో భాగంగా గాజా ప్రజలపై బాంబులు వేయటమే కాకుండా ఆకలితో మాడుస్తున్నారని సహాయక చర్యలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మహాత్మాగాంధీ సైతం పాలస్తీనా ప్రజలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటిదీ మోడీ ప్రభుత్వం భారత విదేశాంగ విధానానికి భిన్నంగా వ్యవహరించటం అత్యంత దారుణమన్నారు. పాలస్తీనాకు 149 దేశాలు మద్దతిస్తే మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ తో అంటకాగుతోందన్నారు. యుద్ధానికి కావాల్సిన పరికరాలు మనదేశం నుంచి సరఫరా చేస్తుండటం దుర్మార్గమన్నారు. బీజేపీకి మతం తప్ప ఏ సమస్య పట్టదన్నారు. తానే భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే మోడీ ఎందుకు ఖండించటం లేదన్నారు. భారత ఆర్థికవ్యవస్థ మృత ఆర్థిక వ్యవస్థ అని వ్యాఖ్యానించినా ఖండించటం లేదన్నారు. దిగుమతులపై అమెరికా 50 శాతం పన్నులు పెంచినా బీజేపీకి పట్టడం లేదని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న విషయాన్ని బీజేపీ నేతలు గ్రహించాలన్నారు.

**బీజేపీది గాడ్సే మనస్థత్వం...**

బీజేపీది గాడ్సే మనస్థత్వం అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ప్రాణనష్టం జరిగినప్పుడు స్పందించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయటం బీజేపీ నేతలకే చెల్లిందన్నారు. బీజేపీ వెలివేసిన పార్టీ... ఆదో పాసిస్ట్ పార్టీ అని సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. హిట్లర్ పంథాను అనుసరించే పార్టీ అన్నారు. ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీగా పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని పార్టీ బీజేపీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు. బీజేపీకి ఏనాడూ ప్రజా సమస్యలపై పోరాడిన నేపథ్యం లేదన్నారు. విధ్వంసాలు చేసి ప్రాణాలు తీయటాన్ని ఖండిస్తూ ప్రదర్శన చేస్తే సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయటం బీజేపీకే చెల్లిందని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. కమ్యూనిస్టులు ఏ అధికారం కోసం పోరాటాలు చేస్తున్నారో చెప్పాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఇజ్రాయిల్ యుద్ధకాండకు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి శాంతి ర్యాలీలు నిర్వహిస్తుంటే కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు వై. విక్రమ్ అవుల అశోక్ శింగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో సువర్ణ పేపర్ ప్లేట్స్ షాప్ ప్రారంభం

**పర్యావరణహిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలి: ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో సువర్ణ పేపర్ ప్లేట్స్ షాప్‌ను శనివారం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం సతీష్ యాదవ్‌ను సురేష్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి పర్యావరణహితమైన పేపర్ ప్లేట్స్, గ్లాసులు వంటి ఉత్పత్తులను విక్రయించే షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదురుగా ప్రారంభమైన ఈ షాపును ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాగారం రవి, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, ఏరువా లక్ష్మణ్, గంధం భరత్, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ కు రాఖి కట్టిన ఉద్యమ నాయకురాలు కవిత



**చిట్యాల, అక్షిత న్యూస్**

నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కు రాఖీ పండుగ సందర్భంగా శనివారం ఆయన స్వగృహంలో సోదరి, ఉస్మానియా యూనివర్శిటీ జేఏసీ నాయకురాలు, మాజీ పి.డి.ఎస్.యు అధ్యక్షులురాలు తెలంగాణ ఉద్యమకారురాలు బోయినపల్లి కవిత కూతుర్లు ప్రేక్షశ్రీ, శ్రీనిక తో కలిసి సంజయ్ దాస్ గౌడ్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఅన్న చెల్లల్ల, అక్క తముళ్ల అనుబంధానికి, ఆత్మీయ అనురాగలకు ప్రతీక రాఖి పండుగ అని, ప్రతి సంవత్సరం రాఖీ పండుగ ను జరుపుకోవడం మాటల్లో చెప్పలేని సంతోషం కలుగుతుందని కవిత అన్నారు.

# సిఎంఆర్ఎఫ్ పేదలకు ఆసరా

**రూ. 7లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి**

**ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**మిర్యాలగూడ, ఆగస్టు 9 అక్షిత ప్రతినిధి :**

సిఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలవనుంది. మిర్యాలగూడ విద్యానగర్ కాలనీలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కిందశనివారం మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా మండలాలలోని 9 మంది లబ్దిదారులకు 7 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలనలో రైతుసంక్షేమ, ప్రజా సంక్షేమ పనులతో ముందుకు సాగుతున్నాదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమం సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాలి కాంతారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రూ, నాగరాజ్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## అంగ రంగ వైభవంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో జన్మదిన సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం తారానగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు, పేద వారికీ ఆహారదాన కార్యక్రమం చేపట్టారు. శేరిలింగంపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఆటో యూనియన్ మెంబర్స్ కి ఆప్రన్ లను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్ విలేజ్ కమిటీ సమక్షంలో శాలువాలతో సత్కరించి, గజమాల వేసి కార్పొరేటర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, గఫ్ఫర్, శ్రీకాంత్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానుల సమక్షంలో వార్డు పార్క్ చౌరస్తా నుండి మొదలుకుని క్రేన్ తో "భారీ గజమాల" వేసి జన్మదిన సందర్భంగా అలంకరించిన వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ వరకు భారీ ఎత్తున ర్యాలీగా తరలివచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లిలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బర్త్డే సందర్భంగా నేతలు హంగామా చేశారు. డిజె సౌండ్స్, బ్యాండ్ మేళాల నడుమ రోడ్లపై డ్యాన్సులు చేశారు. తమ అభిమాన నాయకుడి బర్త్డే సందర్భంగా ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. వేదికపై చేరుకున్న శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ని పలువురు శాలువలతో సన్మానించారు. స్థానిక శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, పటాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మిరియాల రాఘవ రావు, ప్రీతంకుమార్, మైనారిటీ నాయకులు చాంద్ పాషా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, పురప్రముఖులు, శేరిలింగంపల్లి నియజకవర్గం, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మధ్యాహ్న విందులో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ప్రతిఒక్కరూ విందు ను ఆరగించారు. రాగం నాగేందర్ యాదవ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి, మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజలకి మరింత గా సేవలను అందించాలని ఆకాంక్షించారు.





## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కార్పొరేటర్ పుష్ప

**పటాన్‌చెరు/ రామచంద్రపురం అక్షిత ప్రతినిధి.**



రక్షాబంధన్ సందర్భంగా రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం కార్పొరేటర్ పుష్ప నగేష్ ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి ఆప్యాయతను చాటుకున్నారు. రాఖీ కట్టి,స్వీట్ తినిపించిన కార్పొరేటర్ పుష్పకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోరాట యోధుడు కొమురం భీం

**కలెక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:**





ప్రపంచ ఆదీవాసి దినోత్సవాన్ని నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు. గిరిజనుల సాంప్రదాయ నృత్యాలు చేస్తూ... అమరవీరుల స్థూపం నుండి పాకాల రోడ్డులోని కొమరం భీమ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం గొప్ప పోరాటం చేసిన మహనీయుడు కొమరం భీం అని అన్నారు. వారి పోరాట స్ఫూర్తితో కుల సాధన కోసం ముందుకు సాగాలని తద్వారా సమాజం చైతన్యం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ సౌజన్య,గిరిజన సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులతో రాఖీ వేడుకలు





**నార్కట్ పల్లి,అక్షిత ప్రతినిధి ఆగస్టు 09**



విద్యార్థులు సోదరభావంతో మెలగాలని ఎస్ఐ దగ్గులు క్రాంతి కుమార్ అన్నారు. సోదర, సోదరీ బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వృక్షాబంధన్ ను చిన్న నారాయణ పురం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు , సిబ్బందితో కలిసి రాఖీ పండుగ జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనురాగానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు చిన్నతనం నుంచి విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సమాజం పై అవగాహన కలిగి ఉండాలని మంచి , చెడులు తెలుసుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్ణ వేణి,చెర్కుపల్లి మమతా,లలిత,నిర్మల మేరీ, విద్యార్థులు సిరి,ఉషారాణి,హార్షిత,హేమలత,నందిని,శ్రీజ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరు

**ఘనపూర్ జర్నలిస్టు శాంతకుమార్ వేడుకలో రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధుల హాజరు**



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు శాంతకుమార్ నూతన గృహప్రవేశానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థప్రసాదం స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి. సాయిచరణ్ రెడ్డి, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఆగారం ప్రకాష్, జిల్లా దిశా కమిటీ సభ్యుడు రవి నాయక్, క్యామ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్లు రాములు, శ్యాంసుందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మునగాల బాబు, మాజీ ఉపసర్పంచ్ యాదగిరి, ముజాహిద్, ఖలీల్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, దేవర్శెట్టి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

79 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఆదివాసీల్లో ఇంకా.. వెలుగులు నిండలే. కాగితాలకే గిరిజన సంక్షేమం పరిమితమయ్యింది. గిరిజనుల ప్రగతి, అభివృద్ధి పాలకులు గాలికొదిలారు. బడ్జెట్ లో కోట్లాది రూపాయలు కేటాయిస్తారే తప్ప ఆచరణలో అమలు లేదు. గిరిజన సంక్షేమం గిరిజనుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. కనీస రహదారులు, వైద్యం, విద్య, తాగునీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు పోవడం ఇప్పటికీ చూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటి సీఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందిం చాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవి బిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల్లోసంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు. ప్రభుత్వాలు చెబుతున్నంతగా అభివృద్ధి జరగడం లేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. ఏటా ఉత్సవాలు చేయడం, వారికి తాయిలాలు ప్రకటించడం తప్ప గట్టిగా చర్యలకు మాత్రం పూనుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతి సంవత్సరం మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో వందలాది మంది మరణిస్తున్నారు.ఆసుపత్రులు ఎన్ని ఉన్నా సరైన మందుల, వైద్యులు, ఇతర సిబ్బంది కొరత వెంటాడుతుంది. సరైన రహదారి సౌకర్యాలు లేక నేటికీ గిరిజనులు డోలీమోతతోనే ఆసుపత్రికి చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక దారి మధ్యలోనే మరణిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో విద్య అందనంత దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో సీట్ల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అంతంత మాత్రమే సీట్లు ఉండడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుంది. సంక్షేమ హాస్టళ్లల్లో సౌకర్యాలు లేమి, పౌష్టికాహారం లోపంతో పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి లేక రోజు రోజుకూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా తయారైంది. చదువుకున్న యువతీ యువకులు వలసలు వెళ్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రకృతి మధ్యలో నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార[illegible]ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. అక్షరాస్యతతో పోలిస్తే గిరిజన ప్రాంతంలో అక్షరాస్యత అతి తక్కువ. మహిళ అక్షరాస్యత 34.67 శాతం. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించింది. వీరి

కనీస రహదారులు, వైద్యం, విద్య, మంచి నీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు పోవడం ఇప్పటికీ చూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటి సీఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందిం చాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవిబిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల్లో సంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు.



# ఆదివాసీల్లో ఇంకా.. వెలుగులు నిండలే



అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు, పరిపాలన వ్యవస్థ ఉండాలని రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అమలు జరగడం లేదు. షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాన్ షెడ్యూల్ మండలాల్లో వేలాదిమంది గిరిజనులు ఉన్నారు. వీరి గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా గిరిజన చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. మెజార్టీ గిరిజనులు అడవిలో జీవిస్తున్నారు. విలువైన ఖనిజాలు కూడా వీరి నిర్వాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంత విలువైన సంపదను గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేసి, అటవీ భూమి, సహజ వనరులను బహుళజాతి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందామని భావిస్తున్న ఈ రోజుల్లో కూడా ఆదివాసీలు కనీస సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి

అవకాశాలకు నోచుకోలేదు. ఆదివాసీలను భూముల నుండి దూరం చేసే కుట్రలు సాగుతున్నాయి. గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, అటవీ హక్కుల చట్టాలను ఒక్కొక్కదాన్ని నీరు గారుస్తున్నారు. అటవీ భూముల్ని సాగు చేసుకున్న వారికి అటవీ హక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాల వరకూ హక్కుపత్రాలు ఇవ్వాలి. కానీ గిరిజనుల సాగులో ఉన్న భూములకు నేటికీ పట్టాలు ఇవ్వడం లేదు. హక్కు పత్రాలు ఇచ్చిన అరెకరం, ఎకరం లోపునే ఎక్కువ మందికి ఇచ్చారు. అడవులను నమ్ముకుని బతుకుతున్న కోట్లాదిమంది బతుకు నాశనం చేసే నిర్ణయం కేంద్రం తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా అటవీ భూములను వివిధ ప్రాజెక్టులకు వినియోగించే పక్రియకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అటవీ పరిరక్షణ నిబంధనలకి 2022లో నోటిఫైడ్ చేస్తూ కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. అడవుల్లో నివశించే గిరిజనుల అనుమతి అవసరం లేకుండా భూములు కేటాయింపు జరుగుతోంది. ఇది అత్యంత ప్రమాదకరమని ఇప్పటికే గిరిజన సంఘాలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో అడవులను నమ్ముకుని కోట్లాదిమంది జీవిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. నదీ జలాలన్నీ ఏజెన్సీల్లోనే ఉన్నాయి. కానీ ఆదివాసీలకు రక్షిత మంచినీరు అందుబాటులో లేదు. ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణంగా విద్యుత్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఎన్ని హామీలు ఇచ్చినా గిరిజన సంక్షేమం నెరవేరదని పాలకులు గుర్తించాలి. కనీస సౌకర్యల కల్పన విద్య, వైద్యం వంటి విషయాల్లో అడుగులు పడాలి. గిరిజనుల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికలు రూపొందించాల్సి ఉంది.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరవత్ జూమిలాల్,నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య,మాజి ఎంపిటిసి దుప్పెల్లి అబ్బాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హఫీజ్, రాపాక సోమేశ్, కాంగ్రెస్ పార్టీ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్,ఈశ్వర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధక్షులు సజన్, కార్యదర్శి నరేష్, మండల ఉపాధ్యక్షులు యాకన్న, జిల్లా నాయకులుగద్దల ఆనుదీప్,గణేష్ ముదిరాజ్,బోడ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సాయి కుమార్,నాగరాజు, శ్రీకాంత్, విజయ్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లి బంధానికి ప్రతీక రాఖీ పండుగ...



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

పవిత్రమైన పండుగ ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు.రాఖీ పండుగ శ్రావణ మాసంలోనే జరుపుకుంటారు. రాయపోల్ మండల కేంద్రంలో సోదర సోదరీమణులు రక్షాబంధన్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్ నిదర్శనంగా నిలుస్తుందని చెబుతూ తన సోదరుడికి సోదరి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా రక్షణగా ఉండాలని కోరుకున్నారు. రాఖీ పండుగను కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి సంతోషంగా జరుపుకున్నారు. రాఖీలు కట్టుకున్న సోదరులు చెల్లెలి ప్రేమానురాగాలకు గుర్తుగా బహుమతులను వివిధ రూపాల్లో అందించారు. దుబ్బాక నియోజకవర్గంలోని పలు వ్యాపార సముదాయాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక రాఖీ దుకాణాలు,స్వీట్ దుకాణాల వద్ద మహిళల రద్దీ ఉన్నారు.

# నులిపురుగుల నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యం

హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

నులిపురుగుల నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి అన్నారు.నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 11 ఆగస్టు 2025న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నులిపురుగుల నిర్మూలనపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 11.8.2025 న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి సెంటర్లలో ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.



ఈ ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవడం వలన మనం ఎప్పుడైనా అపరిశుభ్రమైన ఆహారం తీసుకున్న, చేతులు కడుక్కోకుండా ఆహారం తీసుకున్న, కడుపులో చేరిన నులుపులు బయటకు పోవడం వలన,రక్తహీనత తగ్గి,పోషణ మెరుగు పడుతుంది.తద్వారా మెరుగైన శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి జరుగుతుంది. దీనివల్ల పూర్తి ఆరోగ్యంగా ఉండి పాఠశాల, కళాశాలలో హాజరు శాతం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను తప్పక పాఠశాలలకు పంపించాలని కోరారు.1 నుంచి 19 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఈ ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని కోరారు.

1 నుండి 2 సంవత్సరాల వయస్సు వారికి సగం ఆల్బెండజోల్ మాత్రను నలిపి పరిశుభ్రమైన త్రాగునీటి ద్వారా అందించాలన్నారు.

2 నుండి 3 సంవత్సరాల వయసు వారికి పూర్తి ఆల్బెండజోల్ మాత్రను పొడిచేసి శుభ్రమైన త్రాగునీటి ద్వారా అందించాలని 3 సంవత్సరాల పైబడిన వారికి సరిగ్గా నమిలి శుభ్రమైన త్రాగునీరు ద్వారా అందించాలన్నారు

ఆల్బెండజోల్ మాత్రలను ఇంటికి ఇవ్వరాదని వైద్య సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో కస్తూరిబా బాలికల విద్యా నిలయం ఇన్చార్జ్ విజయ, ఏఎన్ఎం సుజాత, ఉపాధ్యాయునిలు అనిత, మౌనిక, ఖనీస్ ఫాతిమా విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, గజ్జెలి రవి, గూడెపు పరమేష్, బాబు మహాజన్, దర్శనాల మహేందర్, మందుల కిరణ్, పోలేపాక అబ్బులు,గూడెపు నరేష్,తోట, నవీన్, సోమన్న, అయోధ్య, నరసయ్య బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మండల వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి వారి దీర్ఘాయువు, ఉన్నతి కోసం ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ముఖ్యంగా, గ్రామంలోని మహిళలు పట్టువస్త్రాలు ధరించి, తమ సోదరుల ఇళ్లకు వెళ్లి తిలకం దిద్ది, రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి ఆనందంగా గడిపారు. సోదరులు సైతం తమ అక్కచెల్లెళ్లకు బహుమతులు ఇచ్చి, జీవితాంతం తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. యువత, చిన్నపిల్లలు కూడా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పలుచోట్ల పాఠశాలల్లో విద్యార్థులు తమ స్నేహితులకు రాఖీలు కట్టుకొని పండుగ ప్రాముఖ్యతను చాటారు. రక్షాబంధనం కేవలం సోదర-సోదరీ బంధానికే కాకుండా, స్నేహం, అనురాగాన్ని కూడా సూచిస్తుందని వారు తెలిపారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. ఈ



వేడుకల వల్ల కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయత, అనుబంధం మరింత పెరిగాయని గ్రామ పెద్దలు తెలిపారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నలకు తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు సుదూర ప్రాంతాల నుండి మహిళలు పిల్లలు తరలివచ్చి వారి తో బుట్టువులకు ప్రేమతో రాఖీలు కట్టారు. స్వీట్స్ తో వారి ప్రేమను చాటుకున్నారు. వారి సోదరులు ప్రేమతో అందించిన బహుమానాలను స్వీకరించారు. ఈ ఆన్లైన్ కాలంలో సైతం అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల మధ్య బంధం యధావిధిగా కొనసాగుతూ ఉండటం గొప్ప విషయం.



### రక్షాబంధన్ రోజు మహిళలకు బస్సుల కొరత

తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు ఇతర రాష్ట్రాల్లో ఇతర జిల్లాల నుంచి సోదరీమణులు ప్రయాణాలు చేశారు. ఖమ్మం జిల్లాలో పాల్గొన్న మహిళలకు ఆర్టీసీ బస్సులో అందుబాటులో లేకుండా పోయాయి. బస్సు ఫుట్ బోర్డు లపై ప్రయాణం చేస్తూ కనిపించారు. ఖమ్మం మయూరి సెంటర్లు ఓ మహిళ సైతం బస్సు నుంచి జారిపడి కాలు విరిగి పోయింది.

# కేరళలో 'మెస్సీ' మంటలు..



**ప్రభుత్వానికి రాజకీయ తలనొప్పి**
**ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ కేరళ పర్యటన రద్దుపై తీవ్ర వివాదం**
**ఒప్పందాన్ని ఉల్లంఘించింది కేరళ ప్రభుత్వమేనని ఏఎఫ్ఏ ఆరోపణ**
**పాలక సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కాంగ్రెస్**
**మంత్రి స్పెయిన్ పర్యటనకు రూ.13 లక్షల వ్యయంపై రేగిన దుమారం**
**తమ ప్రమేయం లేదని, ఇది స్పాన్సర్ల వ్యవహారమని కేరళ క్రీడల మంత్రి వివరణ**

**కేరళ:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, అర్జెంటీనా జాతీయ జట్టు కేరళ పర్యటన రద్దు కావడం రాష్ట్రంలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఒప్పందాన్ని ఉల్లంఘించింది కేరళ ప్రభుత్వమేనని అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏఎఫ్ఏ) నేరుగా ఆరోపించడంతో, పినరయి విజయన్ సర్కార్ రాజకీయంగా ఇరకాటంలో పడింది. కాంట్రాక్టు నిబంధనలను పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏఎఫ్ఏ మార్కెటింగ్ హెడ్ లియాండ్రో పీటర్సన్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే, ఈ ఆరోపణలను రాష్ట్ర క్రీడల మంత్రి వి. అబ్దురహిమాన్ ఖండించారు.



ఈ పరిణామంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధికార పక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 'మెస్సీ కనబడటం లేదు' అంటూ కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ ఎద్దేవా చేశారు. ఈ గందరగోళానికి క్రీడల మంత్రి స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 'మెస్సీ కేరళకు వస్తున్నాడు' అంటూ ప్రభుత్వం చేసిన సోషల్ మీడియా ప్రచారం పూర్తిగా బెడిసికొట్టిందని కాంగ్రెస్ ఎంపీ షఫీ పరంబిల్ విమర్శించారు. ఈ ప్రచారానికి ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఉంటే, ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాకు తిరిగి జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూతతిల్ మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) పార్టీకి సరైన నాయకులు లేక మెస్సీని తమ 'స్టార్ క్యాంపెయినర్'గా వాడుకోవాలని చూసిందని, ఎన్నికల సమయంలోనే ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తారని ఆరోపించారు.

ఈ వివాదం మధ్యలోనే మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. మెస్సీని ఆహ్వానించేందుకు 2024 సెప్టెంబర్‌లో క్రీడల మంత్రి అబ్దురహిమాన్ స్పెయిన్ పర్యటనకు వెళ్లగా, ఆ పర్యటనకు ప్రభుత్వ ఖజానా నుంచి రూ.13 లక్షలు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాదని మంత్రి గతంలో హామీ ఇవ్వడం గమనార్హం. ఆయనతో పాటు క్రీడల శాఖ కార్యదర్శి, డైరెక్టర్ కూడా స్పెయిన్ వెళ్లారు.

మంత్రి అబ్దురహిమాన్ మాట్లాడుతూ.. అక్టోబర్-నవంబర్ నెలల్లో షెడ్యూల్ సమస్యల కారణంగా మెస్సీ, అర్జెంటీనా జట్టు రావడం లేదని ధ్రువీకరించారు. ఈ ఒప్పందంతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, ఇది పూర్తిగా స్పాన్సర్‌కు, ఏఎఫ్ఏకు మధ్య జరిగిన వ్యవహారమని ఆయన స్పష్టం చేశారు. తాము చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశామని, కానీ ఏఎఫ్ఏనే పర్యటనను ఖరారు చేయలేకపోయిందని తెలిపారు. ఏదేమైనా, ఈ ఘటన కేరళ ప్రభుత్వానికి పెద్ద రాజకీయ తలనొప్పిగా మారింది.



# పంజా విసిరిన కివీస్..

**టెస్టు సిరీస్‌లో జింబాబ్వే వైట్‌వాష్..!**

**న్యూజిలాండ్:** సుదీర్ఘ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ భారీ విజయాన్ని నమోదు చేసింది. రెండో టెస్టులో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన కివీస్ ఆతిథ్య జింబాబ్వేను వణికిస్తూ ఇన్నింగ్స్ 369 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. బ్యాటర్ల వైఫల్యంతో తొలి ఇన్నింగ్స్‌లో 125కే కుప్పకూలిన ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అంతకంటే తక్కువకే చతికిపడింది. రచిన్(165), కాన్వే (153), నికోల్స్(150) శతకాల మోతతో కుదేలైన జింబాబ్వేను కుర్ర స్పిన్నర్ జకరీ ఫౌల్క్స్(5-37) గట్టి దెబ్బకొట్టాడు. పేసర్ మ్యాట్ హెన్రీ (2-16) సైతం ఓ చేయి వేయడంతో శాంట్నర్ సేన జింబాబ్వేను వైట్‌వాష్ చేసింది.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో న్యూజిలాండ్ జోరు కొనసాగుతోంది. తొలి టెస్టులో భారీ తేడాతో గెలుపొందిన కివీస్ రెండో మ్యాచ్‌లోనూ తిరుగులేని ఆటతో జింబాబ్వేను ఓడించింది. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు సెంచరీతో విరుచుకుపడితే.. బౌలర్లు వికెట్ల పండుగతో ఆతిథ్య జట్టుకు ఘోరమైన పరాజయాన్ని అందించారు.

మ్యాట్ హెన్రీ(5-40) విజృంభణతో తొలుత జింబాబ్వేను 125కే కట్టడి చేసిన కివీస్.. తొలి ఇన్నింగ్స్‌లో కొండంత స్కోర్ చేసింది. ఓపెనర్ డెవాన్ కాన్వే(153 ), హెన్రీ నికోలస్ (150), రచిన్ రవీంద్ర(165)లు సెంచరీలతో కదం తొక్కగా.. విల్ యంగ్(74) అర్ధ శతకంతో రాణించాడు. దాంతో, తొలి ఇన్నింగ్స్‌ను 601-3 వద్ద డిక్లేర్ చేసిన కివీస్.. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ ప్రత్యర్థి భరతం పట్టింది.



తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించిన హెన్రీ రెండో ఇన్నింగ్స్‌లోనూ తన పేస్ పవర్ చూపిస్తూ ఆదిలోనే రెండు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ (0), బ్రెండన్ టేలర్(7)లను ఔట్ చేశాడు. ఆ తర్వాత కుర్రాడు జకరీ ఫౌల్కెస్ (5-37) బంతిని గింగిరాలు తిప్పుడూ జింబాబ్వే బ్యాటర్లను క్రీజులో నిలువనీయలేదు. అతడి స్పిన్‌కు బదులివ్వలేక మిడిలార్డర్ కుప్పకూలగా.. నిక్ వెల్చ్(47 నాటౌట్) మాత్రం కాసేపు పోరాడాడు. కానీ, సహచరులు ఇలా వచ్చి అలా వెళ్లడంతో జింబాబ్వే తమ టెస్టు చరిత్రలో దారుణ ఓటమిని మూటగట్టుకుంది.



## బిజినెస్ Business

### భారత్ విమానాలకు గగనతలం మూసివేత..

**రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం**

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్‌పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలియన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.

**పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం..**

విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగిస్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుంటాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.



పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది. పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్

పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.

# భారత్ ఎవరికీ తలవంచదు

**సుంకాల ఉద్రిక్తతలపై కేంద్రమంత్రి పియూష్ గోయల్ వ్యాఖ్యలు..!**

**న్యూఢిల్లీ:** అగ్రరాజ్యం అమెరికా 50శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య కేంద్ర మంత్రి పియూష్ గోయల్ భారత్ వైఖరిని స్పష్టం చేశారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత్ ఎవరికీ తలవంచదన్నారు. ప్రపంచంలో భారత్ భవిష్యత్తుపై ఆయనను ప్రశ్నించిన సమయంలో ఆయన స్పందిస్తా చాలాబలంగా, నమ్మకంగా ఉందన్నారు. ఇది ఏటా 6.5శాతం వృద్ధి చెందుతోందని.. ఇది వేగవంతం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచం "డీగ్లోబలైజేషన్"ను ఎదుర్కొంటున్నదనే భావనను ఆయన తోసిపుచ్చారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు తమకోసం వాణిజ్య మార్గాలను, భాగస్వాములను పునర్నిర్వచించుకుంటున్నాయని కేంద్ర మంత్రి చెప్పుకొచ్చారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం భారతదేశం ఎక్కువగా ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందన్నారు.

వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై, భారతదేశం విధానం కేవలం సుంకాల రాయితీలను కోరడం కంటే ఎక్కువగా ఉందని గోయల్ తెలిపారు. నాలుగు దేశాల గ్రూపుతో చర్చలను గుర్తు చేశారు. భారత్‌ది నాలుగు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అని, మనకు యువ శక్తి ఉందని ఉందని తెలిపారు. సభ్య దేశాలు భారతదేశంలో 100 బిలియన్లను



పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని, దాంతో మిలియన్ ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం మీద 5 మిలియన్ల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఒప్పందం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని.. దాని ప్రయోజనాలు కనిపిస్తాయన్నారు. కాంగ్రెస్ ఎంపీ భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందని వ్యాఖ్యానించడంపై మండిపడ్డారు.

కాంగ్రెస్ వారసుడిని ఎప్పటికీ దేశం మరిచిపోదన్నన్నారు. ప్రతికూల కథనాలను పునరావృతం సిగ్గుచేటన్నారు. ప్రపంచం ఎదుట భారత్ స్థానంపై అవమానకరమైన వ్యాఖ్యలకు రాహుల్ గాంధీని దేశం ఎప్పటికీ క్షమించదన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్, ఫండమెంటల్స్ బలంగా ఉన్నాయని.. ఇతర అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే ద్రవ్యోల్బణం ప్రపంచంలోనే అత్యల్పంగా ఉందని గోయల్ అన్నారు. ప్రపంచ వృద్ధికి 16 శాతం తోడ్పడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రపంచం మొత్తం మనల్ని గుర్తిస్తుందనిని గోయల్ తెలిపారు.

భారతదేశంలోని 1.4 బిలియన్ల యువ నైపుణ్యం కలిగిన, ప్రతిష్టాత్మకమైన పౌరులు ప్రపంచ భాగస్వాములకు శక్తివంతమైన ఆకర్షణగా పేర్కొన్నారు. 2000 సంవత్సరం నుంచి భారతదేశంలో జరిగిన మార్పులను కూడా ఆయన ప్రస్తావించారు. వేలాది ఉద్యోగాలను సృష్టించడంలో విజయవంతమైన ఐటీ పరిశ్రమను ప్రశంసించారు. సంక్షోభాన్ని దేశం ఎలా అవకాశంగా మార్చుకుందో కేంద్ర మంత్రి గుర్తు చేసుకున్నారు. సవాలుతో కూడిన సమయాల్లో భారతదేశం ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందన్నారు. రాబోయే సంవత్సరాల్లో భారత్ యూఏఈ, మారిషస్, ఆస్ట్రేలియా, బ్లాక్, యూకే, ఈయూ, చిలీ, పెరూ, న్యూజిలాండ్, యూఎస్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను చురుకుగా కొనసాగిస్తోందని, ఖరారు చేస్తోందని గోయల్ పేర్కొన్నారు. నరేంద్ర మోడీ వంటి బలమైన నాయకుడి నేతృత్వంలో భారతదేశం నేడు బలంగా, గౌరవంగా ఉందన్నారు.

# ట్రంప్ పేకమేడ కూలుతుంది..

**భారత్ కొంచెం ఓపిక పడితే మంచిది.. టారిఫ్‌లపై యూఎస్ ఆర్థిక వేత్త**

**న్యూయార్క్:** రెండోసారి అధికారంలోకి వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చీరాగానే టారిఫ్‌ల బాంబు పేల్చారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై సుంకాల మోత మోగించారు. ఇక మిత్రదేశం అంటూనే భారత్‌పై కూడా పెద్దమొత్తంలో ప్రతీకార సుంకాలు విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో న్యూ ఢిల్లీపై అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లను 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. సుంకాల దెబ్బకు అమెరికా, భారత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మరోవైపు ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. స్వదేశంలోని నేతలే ట్రంప్ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు.

తాజాగా అమెరికా ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా ట్రంప్ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ట్రంప్ ప్రపంచ



దేశాలపై వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించడం ద్వారా తనను తాను నాశనం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. టారిఫ్‌లపై ట్రంప్ విధానాలు 'పూర్తిగా చెత్త' నిర్ణయంగా అభివర్ణించారు. 'తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిది అనేది నెపోలియన్ సలహా. కానీ ట్రంప్ తనను తాను నాశనం చేసుకుంటున్నారని నేను భావిస్తున్నాను' అని అన్నారు.

ఇక ఇదే సందర్భంలో భారత్‌పై విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. టారిఫ్‌ల విషయంలో భారత్ కాస్త ఓపిక పట్టాలని సూచించారు. 'ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురుచూడాలని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుందని నేను భావిస్తున్నాను' అని పేర్కొన్నారు. అమెరికన్ల వినిమయ ఖర్చులు పెరిగితే తమ దేశ ద్రవ్యలోటు ఎక్కువవుతుందని హాంకీ అంచనా వేశారు.

## మంత్రోచ్ఛారణలతో సామూహిక గాయత్రీ ధారణ



**చిట్యాల, అక్షిత న్యూస్:**

చిట్యాల పట్టణంలోని శివాలయంలో చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు శనివారం గాయత్రీ ధారణ మహోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. మంత్రోచ్ఛారణలతో సామూహిక గాయత్రీ ధారణ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడు శివాలయంలో పద్మశాలీలు హాజరై గాయత్రీ ధారణ కార్యక్రమంలో పాల్గొని కొత్త యజ్ఞోపవీతం ధరించి గాయత్రి మంత్రాన్ని జపిస్తారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్, వలకీర్తి రమేష్, జెల్లా సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, గంజి అంజయ్య, మిర్యాల సత్యనారాయణ, తడక మురళి, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, మిరియాల గోవర్ధన్, గుర్రం బిక్షపతి, కస్తూరి కృష్ణమోహన్, మిరియాల గోపాల్, రచ్చ దామోదర్, సంగిశెట్టి మనోహర్, పిల్లలమర్రి కృష్ణ, సంగిశెట్టి పురుషోత్తం, తాటి సాయి వర్ధన్, సంగిశెట్టి సదానందం, బడుగు శివ, మిరియాల వెంకటేశం, గంజి తులసి, మిరియాల ఆంజనేయులు, సంగిశెట్టి నరసింహ, గందూరి శ్రీనివాస్, సూరేపల్లి సత్యనారాయణ, గంజి గోపాల్, గందూరి రమేష్, వనం దశరథ, మిరియాల అశోక్, పున్న వెంకటేశం, గుజ్జరి యాదగిరి, ఈపూరి ఉపేందర్, తడక కృష్ణ, గుజ్జరి వెంకటేశం, గంజి రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపునీ ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి.మేఘారెడ్డి

**వనపర్తి రాజీవ్ చౌరస్తాలో శ్రీనివాస మెడికల్ ,సర్జికల్ ప్రారంభం...**

**అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయన్న యాజమాన్యం...**

**హెూమ్ డెలివరీ సదుపాయం సైతం ఉంటుందని తెలిపిన నిర్వాహకులు...**



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

వనపర్తి పట్టణంలోనీ రాజీవ్ చౌరస్తాలో శ్రీనివాస మెడికల్ మరియు సర్జికల్ షాప్ ను శనివారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాహకులకు దినదినాభివృద్ధి చెందాలని నాణ్యమైన మందులు ప్రజలకు అందుబాటులో ఉంచి ఉన్నతంగా ఎదగాలని ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉంచాలని అవి దొరకటం వల్ల ప్రజలు అత్యవసర పరిస్థితిలో ఆరోగ్యం కాపాడుకునే వారవుతారని అన్నారు. ప్రారంభోత్సవం కోసం వచ్చినందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా హెూమ్ డెలివరీ సదుపాయం సైతం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం, కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్.యల్.యన్ రమేష్, మాజీ సర్పంచ్ మణిగిల్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిన్న బోనాలు మరియు రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. బోనాలు పండగ తెలంగాణలో జరుపుకునే ముఖ్యమైన పండుగగా కొనియాడారు మరియ అమ్మవారికి బోనం సమర్పించటం అదృష్టంగా భావిస్తున్నామని ఏజీఎం వీర రెహమాన్ అన్నారు. అదే విదంగా అద్యక్షులు డైరెక్టర్లు మల్లంపాటి శ్రీధర్ మరియు శ్రీవిద్యా రాఖీ అంటే రక్షణ అని, ప్రతి ఒక్కరు వారి సోదరీమణులకు తొడుగ ఉండాలని, రక్షాబంధన్ ప్రత్యేకత గురించి తెలియజేసారు. చివరిలో ప్రిన్సిపాల్ శౌరెడ్డి మాట్లాడుతు రాఖీ పండుగ జరుపుకోవడనికి గల కారణాలు, అందులో తీపి ఎందుకు తినిపిస్తారో మరియు హారతి ఇవ్వడం వల్ల ఏంటి ఉపయోగం అనేది వివరించారు. చివరిగా ఉపాధ్యాయునిలు అద్యక్షులకు రాఖీ కట్టారు. పిల్లలు వారి సోదరులకు రాఖీ కట్టి, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులతో పాటు ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ అలీ, ప్రైమరీ కోఆర్డినేటర్ తులసి, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ మహా లక్ష్మి, డీన్ శేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు సహాయక బృందం పాల్గొన్నారు..

# అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక.. రక్షాబంధన్..

**ఎమ్మెల్యే వేముల వీరేశం.**

**చిట్యాల, అక్షిత న్యూస్:**

సోదర సోదరీమణులకు ఆత్మీయ బంధ ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి సందర్భంగా నల్గొండ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు ఆవుల మాధవి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి నియోజ కవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు.





**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ :-**

అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికీ నిజమైన సార్ధకత లభిస్తుందన్నారు. సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు. తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ.. రాఖీ పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు..మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించింది అని అన్నారు. ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపారు.

## మంగపేట మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు




**ములుగు, అక్షిత బ్యూరో:**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహిళ సంఘాలు, యువకులు ఆదివాసి కుల పెద్దలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలలో జెండాలు ఎగురవేసి ఆదివాసి దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మంగపేట మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద వివిధ గ్రామాల గ్రామ పెద్దలు, ఆదివాసి సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బోర్ నర్సాపురం నుండి మంగపేట మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ కొమరం భీం విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కబ్బాక శ్రావణ్, పొదెం మేనక, గొప్ప సమ్మారావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, పొదెం రవీందర్, మద్దెల అంజయ్య, చాద మల్లయ్య, తోలేం నరసింహారావు, పూనెం రాములు, అయ్యోరి యానయ్య, జబ్బ రవి, కల్తీ రామకృష్ణ, పోదెం నాగేష్, జోగ నరేందర్, కబ్బాక లక్ష్మణ్, ఎట్టి సారయ్య, గాజా సమ్మయ్య, కురుసం రమేష్, మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మూతి రవి, కొమరం రవి, ఈసాల సాంబయ్య, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, పూనెం ప్రశాంత్, తాటి సునీల్, ఎట్టి గోపి, చీమల నాగభూషణం, గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, కొమరం బాలయ్య, ఎట్టి రవి, ఈసాల భాగ్యరాజ్, ఎల్ పి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ వేళ బస్టాండ్లలో రద్దీ

**బస్సులు లేక ప్రయాణికులు పడిగాపులు...**

**రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనం...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో... సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బచ్చన్నపేట బస్సు స్టాండ్‌లో పల్లెల నుండి పట్టణాలకు...సికింద్రాబాద్, జగద్గిరిగుట్ట వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారుల పై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాలని... ప్రయాణికులు కోరుతున్నారు. గంటల తరబడి... ఒక బస్సు వస్తే వందలాదిమంది ప్రయాణికులు ఒకే బస్సులో ఎలా ప్రయాణిస్తారని, బస్సులోని ప్రయాణికులు కిందికి దిగాక ముందే...బస్సు లోపలికి చొచ్చుకపోవడానికి ప్రయత్నించడంతో...ప్రయాణికుల మధ్య వాగ్విద్యం జరిగింది. ఇవాళ రాఖీ పండుగ, తర్వాత రోజు ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు అన్నదమ్ముల వద్దకు వెళ్లేందుకు బస్టాండకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణం కిటకిటలాడుతుంది... మొత్తంగా బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారుల పై కస్సుమంటున్నారు. రద్దీకి తగిన బస్సు సర్వీసులు లేక వివిధ ఊళ్లకెళ్లే ఆడబిడ్డల పడిగాపులు కూర్చున్నారు.ఆడబిడ్డల పండుగ రాఖీపౌర్ణమికి ఆర్టీసీ బస్సులను పెంచి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అక్క చెల్లెలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి,**

**హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ట్రాఫిక్ పోలీసులు,**

**వనపర్తి సీఐ కృష్ణయ్య ,**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదని, ఆ నిబంధనలు పాటించే వారిని గౌరవిస్తామని






వనపర్తి ట్రాఫిక్ పోలీసులు నిరూపించారని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వనపర్తి సీఐ కృష్ణయ్య అన్నారు.శనివారం రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు ట్రాఫిక్ కానిస్టేబుళ్ళతో రాఖీలను కట్టి పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చన్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఎస్సై. హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై. సురేందర్ , మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాస్ జాతర నుంచి కొత్త పోస్టర్




మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

## కే రాంప్ నుంచి పాట విడుదల



యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కే రాంప్. హాస్య మూవీస్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను రాజేశ్ దండా నిర్మిస్తుండగా.. జైన్స్ నాని దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. మలయాళ బ్యూటీ 'యుక్తి తరేజా' ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకి చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ ఓనం పాటను విడుదల చేశారు మేకర్స్. 'ఇన్‌స్టా ఆపేశాను.. ట్విటర్ మానేశాను..' సోషల్ మీడియా నేపథ్యంలో సాగిన ఈ పాట ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## విడుదల తేదీని ప్రకటించిన బెల్లంకొండ 'కిష్కిందపురి'



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'కిష్కిందపురి'. ఈ సినిమాకు కౌశిక్ పెగళ్ళపాటి దర్శకత్వం వహిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇటీవలే ఉండిపోవే నాతోనే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయగా.. ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు.

## ఛాన్స్‌ల కోసం అందాల ఆరబోత



ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటారా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.

## నిహారిక ఎమోషనల్ పోస్ట్



మెగా డాటర్ నిహారిక కొణిదెలకు ఇది రాఖీ పౌర్ణమి సమ్ థింగ్ స్పెషల్. ఎందుకంటే ఆమెకు ఇది డబుల్ ట్రీట్ ను అందించిన రోజు. పెదనాన్న మెగా స్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తోనూ, సొంత అన్న వరుణ్ తేజ్ (తోనూ నిహారిక ఫోటోలను పెడుతూ తన మనసులోని మాటలను ఎమోషనల్ గా పోస్ట్ చేసింది. ఈ రాఖీ పండగ తనకు మరింత ప్రేమను అందిస్తోందని నిహారిక పేర్కొంది. తనకు ఎల్లప్పుడు అన్నయ్య చెర్రీ, వరుణ్ ఇద్దరూ వన్ స్టాప్ సొల్యూషన్స్ అని మనసులో మాట చెప్పింది. ఆ అన్నలిద్దరికీ చెల్లిగా అనిపించుకోవడం గ్రేట్ గా ఉంటుందని నిహారిక పేర్కొంది. ఇక ఈ రక్షాబంధన్ రోజునే నిహారిక మరో గుడ్ న్యూస్ ను గుర్తు చేసుకుంది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్ట్ 9వ తేదీనే నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా జనం ముందుకు వచ్చింది. అందరూ కొత్తవాళ్ళతో ఆమె నిర్మించిన ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ కావడమే కాకుండా అవార్డుల పంటనూ పండించింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డులలోనూ రెండింటిని ఈ సినిమా గెలుచుకుంది. ఉత్తమ జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అలానే ఉత్తమ నూతన చిత్ర దర్శకుడిగా యదువంశీ గద్దర్ అవార్డు ను అందుకున్నారు. రివార్డులు, అవార్డులు తన చిత్రానికి దక్కడంతో నిహానిక వెంటనే మరో సినిమాకు శ్రీకారం చుట్టింది.

## సినిమాల్లోకి వడ్డే నవీన్ రీ ఎంట్రీ..

### 'త్రిమూర్తులు' ఫస్ట్‌లుక్ విడుదల




ప్రముఖ తెలుగు నటుడు వడ్డే నవీన్ చాలా రోజుల తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'టాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. ఈ సినిమాకు కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తుండగా వడ్డే క్రియేషన్స్ బ్యానర్‌పై వడ్డే నవీనే ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వడ్డే నవీన్‌తో పాటు వరలక్ష్మి శరత్ కుమార్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నేడు రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ చిత్రంలో వడ్డే నవీన్ కానిస్టేబుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం.

## సెట్‌లో కోచ్ సూచనలతోనే..

### సన్నిహిత సన్నివేశాల షూట్‌పై తమన్నా కామెంట్స్ వైరల్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఉత్తరాది భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా బాటియా. రెండు దశాబ్దాల కెరీర్‌లో తను ఏ సినిమాకు సైన్ చేసినా నో కిస్ నిబంధన ఉండటం చాలా మందికి తెలియని విషయం తెలిసిందే. సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఏ సినిమాలో కోసం లిప్ లాక్ సీన్లలో నటించలేదు. లస్ట్ స్టోరీస్ సినిమాతో ఆ రూల్‌ను పక్కన పెట్టేసింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ బోల్డ్ సన్నివేశాల్లో కనిపిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. అయితే సన్నిహిత సన్నివేశాల్లో నటించే విషయంపై తొలిసారి తన స్పందనను తెలియజేసింది మిల్కీ బ్యూటీ.

ఓ నటిగా బలమైన కంటెంట్ ఉన్న సినిమాల్లో తప్పనిసరి అయిన బోల్డ్ సీన్లు, సన్నిహిత సన్నివేశాల్లో నటించే అంశంలో తనకు తాను పరిమితులు విధించుకున్నట్టు చెప్పింది తమన్నా. బోల్డ్ సన్నివేశాలు పూర్తిగా ఫేక్. ప్రతీ సన్నిహిత సన్నివేశాన్ని సెట్‌లో కోచ్ పర్యవేక్షణలో చిత్రీకరణ చేస్తారు. అలాంటి సీన్లలో నటించేటప్పుడు మేల్ కోస్టార్లకు కొన్ని ప్రాంతాల్లో టచ్ చేయొద్దని కోచ్ ప్రత్యేక సూచనలు ఇస్తారని చెప్పుకొచ్చింది.

అంతేకాదు అలాంటి సన్నివేశాలు సెట్‌లో అందరూ ఉండగానే సరైన సూచనలతో చాలా జాగ్రత్తగా షూట్ చేస్తారు. ప్రతీ కదలికను డ్యాన్స్ స్టెప్పులను కొరియోగ్రఫీ చేసినట్టుగా షూట్ చేస్తారంటూ చెప్పుకొచ్చింది. తమన్నా చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# రక్షాబంధన్ అన్నాచెల్లెల ఆత్మీయతకు భరోసా.



**చిట్యాల,అక్షిత న్యూస్:**

అన్నా, చెల్లెళ్ళు, అక్కాతమ్ముల ఆత్మీయ బంధాన్ని చాటే పండుగ రక్షా బందన్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు.రక్షాబందన్ సందర్భంగా శనివారం నాడు నగేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అంతా రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నేళ్ళు ఐనా సోదరి, సోదరీమణుల మధ్య ఆప్యాయత అనురాగాలు చెక్కు చెదరకుండా ఉండేందుకు రక్షా బందన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా నగేష్ సోదరీమణులు రేణుక, ఎల్లమ్మ, గౌరమ్మ లు ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# దళిత రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

**రాష్ట్ర వ్యవసాయ కార్మిక కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్**



**గుడిపల్లి/పి ఏ పల్లి, అక్షిత ప్రతినిధి :**

దళిత పేద రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ రెవెన్యూ ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నల్గొండ జిల్లా పీఏ పల్లి మండల పరిధిలోని అజ్మాపురం గ్రామంలో గత 80 సంవత్సరాలుగా 22 మందిదళిత పేదలు సాగు చేసుకుంటున్న సర్వేనెంబర్ 119,120,121, 122లలో 30 ఎకరాల ప్రభుత్వ భూములు ఫారెస్ట్ అధికారులు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని, 2017 వ సంవత్సరం నుండి రైతులను వ్యవసాయం చేయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారనే విషయంపై హైకోర్టుకు వెళ్లడం జరిగిందని ఈ అంశంపై విచారణ విచారణలో భాగంగా శనివారం అజ్మాపురం గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ,ఫారెస్ట్ అధికారులకు దాదాపు 8 సంవత్సరాల రికార్డులు, కాసుల కాలం, ప్రభుత్వ సహకారంతో బోర్లు కరెంటు ఇతర రాయతే పొందుతూ వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్న ప్రభుత్వ భూములను ఫారెస్ట్ భూములుగా మార్పిడి చేసి లాక్కునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, రెవిన్యూ భూమిని ఫారెస్ట్ భూమిగా మార్చాలి నోటిఫికేషన్ విడుదల చేసే అభ్యంతరాలు ఉన్నవారు సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ నగేష్, పిఎసిఎస్సి డైరెక్టర్ రామకృష్ణ,పర్వతాలు,ఇద్దయ్య ముత్యాలు,అంజయ్య, సాగు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంసాగర్ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించాలి

**జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

వానాకాలం నార్లు పోసుకొని రైతులు శ్రీరామ్ సాగర్ నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు కొన్ని వేల ఎకరాల భూమి బీడు భూములుగా మారే పరిస్థితి ఉన్నది పోసిన నారు ముదిరి పోతున్నది ఇప్పటివరకు సంబంధిత అధికారులు కానీ ప్రభుత్వం గానీ రైతుల ఎడల పట్టించుకోకపోవడం సరైనది కాదు గత ప్రభుత్వం రైతులకు సరైన సమయానికి శ్రీరామ్ సాగర్ కాల్వ ద్వారా నీరు అందించకపోవడం వల్ల రైతులు ఆ ప్రభుత్వాన్ని సాగనంపడం జరిగినది ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతులను మోసం చేయాలని చూస్తే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో గత ప్రభుత్వానికి పట్టిన గతి మీకు పడుతుందని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వానికి ప్రభుత్వాధికారులకు రైతుల పట్ల ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉన్న తక్షణమే శ్రీరాంసాగర్ కాలువ నీరును వదలాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి ప్రజాప్రతినిధులను గ్రామాలలో తిరగనివ్వమని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య పత్రిక ద్వారా ప్రభుత్వానికి సమాచారం పంపడం జరుగుతున్నది.

## రక్షా బంధన్ వేడుకలో ఎమ్మెల్యే మందుల సామెల్‌కి

# రాఖీ కట్టిన చైర్మన్ చామంతి నరేష్

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**



రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కి తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ రాఖీ కట్టారు .ఈ అనుబంధ ఆత్మీయ కార్యక్రమం హైదరాబాద్ ఉప్పల్ లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగింది.ఈ సందర్భంగా ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ,న్నదమ్ముల అనుబంధానికి ప్రతీక అయిన ఈ పండుగ రోజున తన అన్నగా భావించే తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ కి రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.నియోజకవర్గ ప్రజల కోసం,ముఖ్యంగా మహిళల రక్షణ మరియు అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ పవిత్రమైన బంధంతో వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నిండుగా ఉండాలని మనసారా ఆకాంక్షిం చారు.ఈ రాఖి పౌర్ణమి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం, ఆరోగ్యంతో గడపాలని కోరారు.

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని గుర్తుచేశారు. ఆడబిడ్డల కోసం గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడబోదాని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా తెలంగాణ రాష్ట్ర మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగిస్తుందని అని అన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ఆసుపత్రిలో అల్పాహార వితరణ**





**మిర్యాలగూడ, ఆగస్టు 9 అక్షిత ప్రతినిధి :**

యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు నిత్యం అల్పాహార వితరణ కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ దాతృత్వం వహించి అల్పాహారం వితరణ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ లయన్ లీడర్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎం. నాయుడు, కూటాల రాంబాబు, లయన్ కోలా సైదులు ముదిరాజ్, నల్గొండ డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పర్వేజ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు అరిఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, శివమణి, మహేందర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖి





**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

అన్నాచెల్లెళ్ల- అక్క తమ్ముళ్ల బంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండుగ, ఈ పండుగ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే అన్నాచెల్లెళ్ల ప్రేమాను రాగాలకు గుర్తుండేదే ఈ రాఖి, తోడబుట్టిన ఆడపడు చులకు కష్టకాలంలో అన్నదమ్ములు తోడుంటారనే విశ్వాసానికి గుర్తుగా ఈ రాఖీ పండుగను జరుపుకుంటారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా, తోడబుట్టిన ఆడపడుచు మెట్టిని ఇంటి నుండి పుట్టింటికి చేరుకొని అన్నా తమ్ముళ్లకు- అక్క చెల్లెల్లు రాఖీలు కట్టి స్వీట్లు పంచుతూ కలకాలం ఇలాగే ఉండాలని కోరగా, అన్నా తమ్ముళ్లు ఆడపడుచులకు కట్న కానుకలు సమర్పించి కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని దీవిస్తారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండల వ్యాప్తంగా అన్నా చెల్లెలు -అక్క తమ్ముళ్లు, ఈ రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇంటింటా అన్నదమ్ములకు రాఖీలు కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకొని, మాకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఆడపడుచులు కోరుకుంటారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా రాఖీ పండుగ





**నాగారం అక్షిత న్యూస్ :-**

మండల వ్యాప్తంగా ఘనంగా రాఖీ పండుగ జరిగింది. శనివారం శ్రావణ పౌర్ణమి రోజున అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగ ఆనందాలతో జరిగింది. అన్నకు, తమ్మునికి, చెల్లి, అక్క కుడి చేతికి కట్టే రక్షణ బందాన్ని మహోత్తరమైన పండుగగా జరుపుకున్నారు. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేది ఈ రాఖీ. సాధారణంగా కొన్ని కులాల వారు పాత జంధ్యాన్ని వదిలి గాయత్రి పూజ చేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి కొత్తదాన్ని ధరిస్తారు. ఆయా గ్రామాలలో ఆడపడుచులు పట్టు వస్త్రాలు ధరించి, తన పుట్టిన ఇల్లు, తన తోడపుట్టిన సోదరులు, సుఖశాంతులతో చల్లగా ఉండాలని తన పుట్టినిల్లు మహోన్నత శిఖరాలకు ఎదగాలని దీవించారు. గ్రామాలలో రాఖీ దుకాణాలు, స్వీట్ హౌస్ లు సందడిగా కనిపించాయి. పురవీధుల్లో రాఖీ పండుగ వాతావరణం అంగరంగ వైభవంగా కనిపించింది. ఈ రాఖీ పండుగ అసలు కథ మహాభారతం ప్రకారం ద్రౌపతి వస్త్రాపహరణం జరుగుతున్న సమయంలో ద్రౌపతికి తన రక్షించేవారు తన అన్నయ్య శ్రీకృష్ణుడు మాత్రమే అని ప్రార్థించి అవమానభరం నుండి తప్పించుకుందని నాటి కథనం. తనను అన్నయ్య రక్షించినందుకు శ్రీకృష్ణునికి రాఖీ కట్టిందని నాటి మహాభారతం ఆధారంగానే నేటికీ అన్నా చెల్లెల రక్షాబంధన్ జరుగుతున్నదని నేడు ఆచారంగా ఘనంగా జరుపుకున్నారు.

# అన్న చెల్లెల ప్రేమ అనురాగానికి రక్షాబంధన్..

**తాజా మాజీ కౌన్సిలర్ తమ్ముడికి రాఖీ కట్టిన అక్క..**

**దుండిగల్ పురపాలక తాజా మాజీ చైర్ పర్సన్ శంబిపూర్ కృష్ణవేణి కృష్ణ..**



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుండిగల్ పురపాలక పరిది మాజీ చైర్ పర్సన్ నివాసంలో శనివారం బహదూర్ పల్లి 13వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగ్గం భరత్ కుమార్ కు అక్క కృష్ణవేణి.తమ్ముడి.కి రాఖీ కట్టి తమ్ముడు చల్లగా ఉండాలని అక్క నోరు తీపి చేసి అక్షంతలు వేసి దీవించారు.అనంతరం తమ్ముడు భరత్ కుమార్ అక్క కృష్ణవేణి.కి చిన్న కానుక అందజేసి ఆశీర్వాదం.. దీవెనలు తీసుకొని అక్క కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్న చెల్లెలి అనుబంధానికి ప్రేమ అనురాగాలకు పత్రికగా. ఈ రాఖీ పండుగ అమ్మ నాన్నల తర్వాత అక్క చెల్లెలకి కష్టసుఖాలతో తోడుగా అండగా నిలిచేది అన్న తమ్ముడు.మాత్రమే అన్నారు అక్క..

# ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

**ఆలయాలు, చర్చికి, మసీదుకు ఎక్కడికైనా వెళదామా**

**కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్**





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు.ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర?త్వం లేదని విమర్శించారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడినని గుర్తు చేశారు. ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హోంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారని గుర్తు చేశారు.

ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హోంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసింది. ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయన్నారు. భార్యభార్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు. అసలు ఎస్ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా? ఎంతో మంది ఎస్ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? అని ప్రశ్నించారు. సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నానన్నారు.

## బ్రాంచ్ కెనాల్ ద్వారా రైతులకు వెంటనే సాగునీరు అందించాలి

**రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం : పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి**

**వనపర్తి. అక్షిత ప్రతినిధి:**



వనపర్తి జిల్లా పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా పెద్దమందడి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దమందడి మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ కి సంబంధించి పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సాగునీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు సాగునీరు అందక తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. రైతులు పడుతున్న గోసను చూసి వెంటనే రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతుందని, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు ప్రజల్లో ఎండగడతామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేణు యాదవ్, పెద్దమందడి గ్రామ ప్రెసిడెంట్ సేనాపతి, కుమార్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెలటూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్, నాగేంద్ర%శీ%, సింగిరెడ్డి కురుమూర్తి, రఘు వర్ధన్ రెడ్డి, చెన్నయ్య, పానుగంటి సురేష్, వి.అంజి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనురాగం ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



నీవే నాకు రక్ష, ఎల్లలు ఎరుగని వాత్సల్యం, అనురాగం, ఆప్యాయతను ఆకాంక్షిస్తూ మీరు చల్లగా ఉండాలని కోరుకుంటూ శ్రావణి పౌర్ణమి సందర్భంగా శనివారం నాంపల్లి పట్టణ కేంద్రంలో గాదేపాక లాస్య అనే చిన్నారి తన సోదరుడు ప్రణవ్ కి నివాళిలతో హారతి ఇచ్చి మణికట్టుపై రాఖీ కట్టింది.ఈ సందర్భంగా సీట్స్ పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రావణి పౌర్ణమి రోజున రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ రక్షాబంధన్ అనురాగాలు మొగ్గలు తొడిగి తన సోదరుడు ఆప్యాయత కుసుమాలు వికసించి వాత్సల్యత పరిమళాలు వెదజల్లేదే రక్షాబంధన్ అన్నా, చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ ప్రత్యేకత సమాజంలో రక్త సంబంధం ఉన్నా లేకున్నా కులమతలకతితంగా జరుపుకునే పండుగ రక్షాబంధన్.

## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**రైతు భీమాకు 13 వరకు దరఖాస్తు చేసుకోవాలి**

**ఇంచార్జి ఎడిఎ సైదానాయక్**

**మిర్యాలగూడ, ఆగస్టు 9 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ వ్యవసాయ శాఖ డివిజన్, మండలంలోని రైతులకు ప్రభుత్వం నుంచి సరఫరా చేయబడిన యాంత్రికరణ పరికరాలు రైతులు సబ్సిడీ మీద పొందవచ్చని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 25లోగా దరఖాస్తు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. జూన్ 15వరకు పట్టా దారు పాస్ బుక్ పొందినవారు రైతు భీమా కోసం ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాల్లన్నారు. దరఖాస్తుపాటు పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని ఆయన కోరారు.

## రైతులు 13 వ తారీకు లోపు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ కాంత్**



**నాగారం అక్షిత న్యూస్ :-**

మండల ఆయా గ్రామాలలో నూతనంగా పట్టాదారి పాసుపుస్తకం పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ కాంత్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 2025 సంవత్సరములో భూభారతిలో పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఈనెల 13వ తేదీ లోగా తమ క్లస్టర్ పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫామ్, రైతు పట్టాదారి పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ జిరాక్స్ జతపరిచి అందించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఈ ఓ లు సాయి, సంధ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నాకు నువ్వు..నీకు నేను రక్ష

**అజీజ్ నగర్‌లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు**



**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**

నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అన్న సంకేతాన్ని చాటి చెప్పేలా రాఖీ పండుగ ప్రతీ ఏడాది శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా అజీజ్ నగర్ లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు జరిగాయి. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ అయిన రాఖీ పండుగ మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ విశిష్టత. రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకుంటారు.

## గంజాయి పట్టివేత ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు



**నాగారం అక్షిత న్యూస్ :-**

మండల పరిధిలోని నాగారం బంగ్లా క్రాస్ రోడ్ వద్ద గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ నాగేశ్వర రావు తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా పోచారం గ్రామం పెద్దకోడపగల్ కు చెందిన పడవాల్ సుధార్ కామారెడ్డి జిల్లా కటేపల్లి గ్రామం పెద్దకొడపగల్ కు చెందిన భర్ధవాల్ శంకర్ లు ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం నుండి నిజామాబాద్ కు తీసుకువెళ్తూ నాగారం బంగ్లా ఎక్స్ రోడ్డులో బస్సు దిగి అనుమానస్పదంగా తిరుగుతున్నందున నాగారం పోలీస్ లు పట్టుకున్నారని తెలిపారు.వారి వద్ద నుండి 9.800 కిలోలు రెండు లక్షల నలభై ఐదు వేల విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, నాగారం ఎస్సై ఎం.అయిలయ్య, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో కొత్త భవన నిర్మాణ నిబంధనలు

**అధ్యయనానికి కన్సల్టెన్సీ నియామకం**

**మూడు నెలల్లో ప్రభుత్వానికి నివేదిక**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**




రాష్ట్రంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నిర్మాణ కార్యకలాపాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త భవన నిర్మాణ నిబంధనలను రూపొందించేందుకు కసరత్తును ప్రారంభించింది. హెచ్‌ఎండీఏ కమిషనర్ ఛైర్మన్‌గా ఇప్పటికే ఏర్పాటైన కమిటీ ఓ కన్సల్టెన్సీని సెలక్ట్ చేసింది. మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతోపాటు సింగపూర్, జర్మనీ లాంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయించాలని ఆదేశాలిచ్చింది. అక్కడి భవన నిబంధనలను పరిశీలించి మూడు నెలల్లో ప్రభుత్వానికి కన్సల్టెన్సీ రిపోర్ట్?ను ఇవ్వనుంది.ప్రస్తుతం 2012లో జారీ చేసిన జీ.వో.168 ఉత్తర్వులోని రూల్స్ అమల్లో ఉన్నాయి. వాటికి కాలానుగుణంగా ప్రభుత్వాలు పలు సవరణలు చేశాయి. వీటివల్ల లాభంతో పాటు సమస్యలూ ఉత్పన్నమవుతున్నాయని ప్రణాళిక విభాగం చెబుతోంది. అదే సమయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ 2016లో నిర్మాణ అనుమతులకు కొత్త చట్టాలను కూడా తీసుకొచ్చింది. వాటిని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.జీహెచ్ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్), హెచ్‌ఎండీఏ పరిధిలో ఇప్పటికే సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, హుడా లాంటి పలు రకాల మాస్టం "ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. కొన్నిచోట్ల ఇళ్లకు, వ్యాపార కేంద్రాలకు కలిపి నిర్మాణ అనుమతులివ్వడం, ఇతర జోన్లకు ఆ నిబంధన వర్తించకపోవడం, హెచ్‌ఎండీఏ పరిధిలోని ఇళ్ల నిర్మాణంతో కలిపి లేఅవుట్‌కు జారీ చేస్తున్న అనుమతుల వల్ల ఎదురయ్యే సమస్యలకు కొత్త నిబంధనల్లో పరిష్కారం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. కన్సల్టెన్సీ నిపుణుల సిఫార్సుల ఆధారంగా ఏడాది చివరికి నిర్మాణ అనుమతులు-2025' అందుబాటులోకి వస్తాయని ప్రణాళిక విభాగం తెలిపింది.హైదరాబాద్? నగరానికి వచ్చే ముప్పై ఏళ్ల కాలానికి సంబంధించిన హెచ్?ఎండీఏ ఆధ్వర్యంలో మెగా మాస్టర్? ప్లాన్? సిద్ధమవ్వనుంది. ఇందులో భాగంగా కీలకమైన మూడు అంశాలపై హెచ్?ఎండీఏ దృష్టి సారించనుంది. కన్సల్టెన్సీల ఎంపిక కోసం ఈ నెలలోనే ఆసక్తి వ్యక్తీకరణ కోసం నోటిఫికేషన్?ను విడుదల చేయనున్నారు. ఈ మేరకు గ్లోబల్? స్థాయిలో పేరున్నటువంటి సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించనున్నారు. ఇప్పటికే మాస్టర్?ప్లాన్?లో ముఖ్యమైన కాంప్రహెన్సివ్? మొబిలిటీ ప్లాన్?(సీఎంపీ), ఎకనమిక్? డెవలప్?మెంట్? ప్లాన్?(ఎకనమిక్ డెవలప్?మెంట్ ప్లాన్), గ్రీన్? బ్లూ ఇన్?ఫ్రాస్ట్రక్చర్? ప్లాన్?(జీబీఈపీ)పై అధ్యయనాలు జరుగుతున్నాయి.త్వరలో ఇందుకు సంబంధించిన రిపోర్ట్?లు అందనున్నాయి. వీటి ఆధారంగానే ప్రధాన మెగా మాస్టర్?ప్లాన్?కు హెచ్?ఎండీఏ శ్రీకారం చుట్టనుంది. హైదరాబాద్? మహానగరంలో రానున్న కాలంలో ప్రజా రవాణా పరిస్థితి తెలుసుకోవడానికి సీఎంపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. అలాగే ఎకనామిక్? డెలవప్?మెంట్ ప్లాన్?లో ఉపాధి అవకాశాలు, ప్రజల ఆదాయ మార్గాలను తెలుసుకుంటున్నారు. నగరంలో నీటి వనరులు, చెరువులు, అడవుల రక్షణ తదితర వాటిపై జీబీఈపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. వీటి ఆధారంగా ప్రధాన మాస్టర్? ప్లాన్? రూపకల్పనకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు చేయనున్నారు. ప్రస్తుతానికి మహానగరంలో 5 రకాల మాస్టర్?ప్లాన్?లు అందుబాటులో ఉండగా వీటిని మెగా మాస్టర్?ప్లాన్?లో మిళితం చేసి ఒకటే అందుబాటులోకి రానుంది.

## పదవీకాలం ముగిసినందున జోక్యం చేసుకోలేం

**రమేశ్ పౌరసత్వ వివాదంలో కీలక పరిణామం**

**హైకోర్టు తీర్పునే సమర్థించిన సుప్రీంకోర్టు**

**ఆది శ్రీనివాస్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**



వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి పదిహేనేళ్లుగా కొనసాగుతున్న పౌరసత్వ వివాదానికి సుప్రీంకోర్టు శుక్రవారం ముగింపు పలికింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రమేశ్ పోటీ చేసిన ఎన్నికల పదవీకాలం ఇప్పటికే ముగిసిపోయినందున, ఆ విషయాన్ని ఇప్పుడు పునరుద్ధరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఆది శ్రీనివాస్ తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపిస్తూ, రమేశ్ దేశాన్ని మోసం చేసినట్లు హైకోర్టు గుర్తించినప్పటికీ ఆయన ఇప్పటికీ పింఛనుతో సహా ఇతర శాసనసభ ప్రయోజనాలను పొందుతు న్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదు.చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరసత్వం కలిగి ఉండి, ఆ విషయాన్ని దాచిపెట్టి ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపిస్తూ ఆది శ్రీనివాస్ 2019లో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, నిబంధనలు పాటించలేదన్న కారణంతో 2019 నవంబరులో రమేశ్ భారత పౌరసత్వాన్ని రద్దు చేసింది. కేంద్రం నిర్ణయాన్ని సవాలు చేస్తూ రమేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, 2024 నవంబర్ 6న కీలక తీర్పు వెలువరించింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని నిర్ధారిస్తూ, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయడానికి, ప్రజా పదవులు చేపట్టడానికి అనర్హుడిగా ప్రకటించింది. 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించినందుకు ఆయనకు రూ. 30 లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ. 25 లక్షలు ఆది శ్రీనివాస్‌కు, రూ. 5 లక్షలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని ఆదేశించగా, రమేశ్ ఆ మొత్తాన్ని ఈ ఏడాది ఏప్రిల్‌లో చెల్లించారు.2009 నుంచి 2018 వరకు జరిగిన నాలుగు ఎన్నికల్లోనూ రమేశ్ గెలుపొందగా, ఆది శ్రీనివాస్ రెండో స్థానంలో నిలిచారు. రమేశ్‌ను అనర్హుడిగా ప్రకటించినందున, ఆ పదవీకాలాలకు తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని శ్రీనివాస్ కోరారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 10 | ఆగస్టు | 2025 | పేజీలు: 08


## బుద్ధవనం సందర్శనకు న్యూయార్క్ బౌద్ధాచార్యుని ఆసక్తి

### బౌద్ధ పరిశోధకుడు శివనాగిరెడ్డి



**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి:** అనేక బౌద్ధ వారసత్వ ఆకర్షణలతో పేరుగాంచిన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని, నాగార్జున కొండను సందర్శించారని న్యూయార్క్ లోని మహాయాన బుద్ధ విహార ప్రధానాచార్యుడు ఆసక్తి కనపరిచారని బౌద్ధ పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సిఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. న్యూయార్క్ లోని బౌద్ధాలయాల ..మిగతా 2లో





# రాఖీ కట్టి... స్వీట్లు తినిపించి

### రాఖీతో...అనుబంధం.. సీతక్క రాఖీ సంబరాలు

### సోదరి సీతక్కకు కృతజ్ఞతలు తెల్పిన సీఎం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రాఖీ పండుగను రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిపారు. సోదర సోదరీమణుల అనుబంధాన్ని ప్రతిబింబించే ఈ పండుగ సందర్భంగా, సీతక్క స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హైదరాబాదులో అందుబాటులో ఉన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు ..మిగతా 2లో

### సౌర విద్యుత్ ఉత్పాదకతకు

# అడుగులు

### భారం తగ్గించేందుకు సౌర వెలుగులు

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో :** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సిఎండి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందుకొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా ..మిగతా 2లో



## రాఖీ తయారీలో విద్యార్థుల ప్రతిభ

### క్లబ్ కార్యకలాపాల్లో మెరిసిన విద్యార్థినుల ప్రతిభ

### సహజసిద్ధ వస్తువులతో అందమైన రాఖీల సృష్టి

### సృజనాత్మకతకు ప్రిన్సిపాల్ నుండి అభినందనలు



**భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత ప్రతినిధి :** పాల్వంచ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల విద్యార్థులు తమ సృజనాత్మకతను వినూత్న రీతిలో ప్రదర్శించారు. పాఠశాలలో నిర్వహించిన క్లబ్ యాక్టివిటీ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు పాఠశాల ఆవరణలో లభ్యమయ్యే పువ్వులు, కొబ్బరి ఆకులు, రంగుల పెన్సిళ్లు, కాగితాలు వంటి సహజ మరియు అందుబాటులో ..మిగతా 2లో



### సర్కార్ ఆఫీస్‌లకు

# సౌర వెలుగులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి

ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి

2



## అనుబంధాలకు గుర్తుగా రక్షాబంధన్

### "రక్షాబంధన్" తోబుట్టువులకు పవిత్రమైన పండగ

### ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు

### ఎమ్మెల్యే 'గూడెం'కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి:** 'రక్షా బంధన్'తోబుట్టువులకు పవిత్రమైన పండగని,ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారని విశ్వాసానికి గుర్తు చేస్తుందని, రాఖీ పండగ శ్రావణమాసంలో జరుపుకోవడం జరుగుతుందని, సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండగ ..మిగతా 2లో

# సర్కార్ ఆఫీస్‌లకు సౌర వెలుగులు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి**



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.

గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రెటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసిఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షలో అర్ బి ఈ ఈ దేశ్యా నాయక్, రెడ్కోఉమ్మడి జిల్లా మేనేజర్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ కట్టి... స్వీట్లు తినిపించి



**మొదటి పేజీ తరువాయి...**

కార్పొరేషన్ చైర్మన్లు, నేతల నివాసాలను సందర్శించారు. ప్రతి ఒక్కరి చేతికి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు మంత్రి సీతక్క. నాయకులు తమ సొంత సోదరిగా భావించి సీతక్కను ఆప్యాయంగా ఆహ్వానించారు. రాఖీ కట్టించుకుంటూ "సోదరి సీతక్క" అంటూ ఆత్మీయంగా పలకరించి, ఆశీర్వాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సీతక్క రాకతో సీఎం, మంత్రుల నివాసాలు సోదర భావంతో నిండిపోగా, పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. ఈ సందర్భంగా సీతక్క "రాఖీ పండుగ మన మధ్య ఉన్న అనుబంధాలను మరింత బలపరుస్తుంది. ఇలాంటి సోదర భావం, పరస్పర గౌరవం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఉదయం తన నివాసమైన ప్రజాభవన్‌కు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ కి మంత్రి సీతక్క రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తన నివాసంకి విచ్చేసిన నాయకులు, భద్రతా సిబ్బంది, వ్యక్తిగత సిబ్బందికి సీతక్క రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆమె ఆకాంక్షించారు.

## రాఖీ తయారీలో విద్యార్థుల ప్రతిభ

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్న వస్తువులతో అందమైన రాఖీలు తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.ఏ. క్రాంతి మాట్లాడుతూ, చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న వివిధ కళలను వెలికి తీయడం కోసం క్లబ్ యాక్టివిటీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెహిందీ, రంగోలి, డ్రాయింగ్, క్రాఫ్ట్, హెయిర్ స్టైల్, పద్య రచన, పాటల పోటీలు, వ్యాసరచనలు వంటి విభిన్న అంశాల్లో విద్యార్థులు పాల్గొనేలా చేస్తామని అన్నారు. ఉపాధ్యాయుల సమన్వయం, మార్గదర్శకతతో విద్యార్థులు చదువుతో పాటు భవిష్యత్తులో ఉపయోగపడే వృత్తి సంబంధిత నైపుణ్యాలను కూడా సాధించగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎటిపి అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శనకు న్యూయార్క్ బౌద్ధాచార్యుని ఆసక్తి

**మొదటి పేజీ తరువాయి...**



సందర్శనలో భాగంగా శనివారం నాడు ఆయన నుయార్క్ కెనాల్ వీధిలోని మహాయాన బౌద్ధాలయాన్ని సందర్శించి, తెలుగు నేలపై గల ప్రసిద్ధ బౌద్ధ స్థావరాలను, ప్రత్యేకించి బుద్ధవనం, నాగార్జున కొండలను సందర్శించమని ఆహ్వానించినట్లు చెప్పారు. బుద్ధవనంలో ఆచార్య నాగార్జుని రచనలపై ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పాలనీ, అమెరికాలోని బౌద్ధాలయాలు, విహారాల ప్రతినిధులు, కృష్ణ తీరంలో విలసిల్లిన ప్రముఖ బౌద్ధ స్థావరాల వివరాలను తెలుసుకోవడానికి తగిన సమాచారాన్ని అందజేయమని ఆయన కోరారని శివనాగిరెడ్డి తెలిపారు. తాను త్వరలో బుద్ధవనం అధికారులను కలిసి ఈ విషయంపై చర్చించి, కేవలం దక్షిణాసియా దేశాల నుంచేకాక యూరోప్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆహార శాస్త్రవేత్త, న్యూయార్క్ యార్క్ తెలుగు లిటరరీ అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధి, కథా రచయిత, డా.కలశపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారని శివనాగిరెడ్డి తెలిపారు.

## అనుబంధాలకు గుర్తుగా రక్షాబంధన్

**మొదటి పేజీ తరువాయి...**



గుర్తు చేస్తుందని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.రాఖీ పండగను పురస్కరించుకొని శనివారం గూడెం మహిపాల్ రెడ్డి నివాసానికి చేరుకున్న వారి సోదరీమణులు నరసమ్మ, సువర్ణలు ఎమ్మెల్యే తో పాటు సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిలకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. వీరితోపాటు గూడెం మహిపాల్ రెడ్డి కుమార్తె కోడలు రాజేశ్వరి రెడ్డి, తమ సోదరుడు గూడెం విక్రం రెడ్డికి రాఖీ కట్టారు.కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె రుధిర, గూడెం విక్రమ్ రెడ్డి కుమార్తె మహిరలు వారి సోదరులు అక్షయ్ రెడ్డి, నిహాన్ రెడ్డిలకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం అన్ని సమపల్లలో కలిసిన బంధమే రక్త బంధమని, ఎల్లలు లేని ప్రేమకు వేల కట్టలేని విలువలకు ఇది ఓ గుర్తు అని అన్నారు.రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కష్ట సుఖాల్లో కంటిరెప్పల కలిసి మెలిసి ఉంటున్న తోబుట్టువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగలో వారితో పాటు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఉత్పాదకతకు అడుగులు

**మొదటి పేజీ తరువాయి...**





సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్దేశిత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సిఈఓ రామిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ అభివృద్ధిలో నాణ్యత..

# భద్రత..సమర్ధత ముఖ్యం...!

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ ఎం.వీ.నరేంద్ర కుమార్ తళ్లూరి

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ఔషధ అభివృద్ధిలో నాణ్యత, భద్రత,సమర్థత చాలా ముఖ్యమని,ఇవి అత్యంత కీలకమైన అంశాలని డైసెల్ చిరల్ టెక్నాలజీస్ ఇండియా డైరెక్టర్ ఏ ఆర్ డి...టెక్ సపోర్ట్ (ఎస్ ఈ ఏ) డాక్టర్ ఎం.వీ.నరేంద్ర కుమార్ తళ్లూరి పేర్కొ న్నారు.గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'చిరల్ ఇంప్యూరిటీస్ సెపరేషన్స్, ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్: ఫార్మాస్యూటికల్ పరిశ్ర



మలో ఖచ్చితత్వం కోసం అభివృద్ధి చెందుతున్న సాధనాలు'అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఔషధ అభివృద్ధిలో నాణ్యత



మార్గదర్శకాలు, ఫార్మకోపోయియల్ ప్రమాణాలు, నియంత్రణ అంశాలు,మలినాల మూలం,లక్షణం, క్రోమాటో గ్రాఫిక్ వర్గాలు, విశ్లేషణాత్మకత–ముందస్తు జాగ్రత్తలు,చిరల్ స్టేషనరీ దశల రకాలు,చిరల్ గుర్తింపు విధానాలు,కొత్త తరం స్థిరీకరించిన చిరల్ సెలెక్టర్లతో సహా విస్తృత శ్రేణి అంశాలను డాక్టర్ నరేంద్ర కుమార్ చర్చించారు .చిరల్ క్రోమాటోగ్రఫీలో ఎలుషన్ మోడ్లు, చిరల్ స్టేషనరీ దశల్లో పురోగతి, పద్ధతి అభివృద్ధి వ్యూహాలు, సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ,డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబిడి) లక్ష్యాలను కూడా ఆయన వివరించారు. విద్యార్థులతో ముఖాముఖితో అనంతరం ఈ ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా డాక్టర్ తళ్లూరి విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు.గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి,సత్కరించారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గటడి శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు.

# భద్రాచలంలో ఎడ్లబండ్లపై అక్రమ ఇసుక రవాణా.

**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి.** భద్రాచలంలో అక్రమ ఇసుక వ్యాపారం కొత్త రూపం దాల్చింది. ట్రక్కులు, ట్రాక్టర్లు కాకుండా ఇప్పుడు ఎడ్లబండ్లే రవాణా సాధనమయ్యాయి. రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజాము వరకు పదుల సంఖ్యలో ఎడ్లబండ్ల ద్వారా ఇసుక తరలింపు జరుగుతోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, కొంతమంది అక్రమ ఇసుక వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఎడ్లబండ్లను కొనుగోలు చేసి, ప్రతి బండి ఇసుకతో నింపి విక్రయిస్తున్నారు.ఒక ట్రాక్టర్ లో పట్టే ఇసుక నాలుగు ఎడ్లబండ్లకు సమానంగా చేసి సుమారు రూ.4 వేల వరకు వసూలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇక, ఈ రవాణాలో పాల్గొనే వారు ఎక్కువగా ఆదివాసీల పేరును ఉపయోగించి అధికారుల దృష్టికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు సమాచారం. అయితే



ఈ మొత్తం ప్రక్రియలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎడ్లబండ్ల ద్వారా జరుగుతున్న ఈ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# చెల్లి బంధానికి ప్రతీక రాఖీ పండుగ

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** చెల్లి బంధానికి ప్రతీక రాఖీ పండగ.పవిత్రమైన పండుగ ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు.రాఖీ పండుగ శ్రావణ మాసంలోనే జరుపుకుం టారు.పటాన్‌చెరు పట్టణంలోని చైతన్య నగర్ లో సోదర సోదరీమణులు రక్షాబంధన్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్ నిదర్శనంగా నిలుస్తు ందని చెబుతూ తన సోదరుడికి సోదరి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా రక్షణగా ఉండాలని కోరుకు న్నారు. రాఖీ పండుగను కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి సంతోషంగా జరుపుకున్నారు. రాఖీలు కట్టుకున్న సోదరులు చెల్లెలి ప్రేమాను



రాగాలకు గుర్తుగా బహుమతులను వివిధ రూపాల్లో అందించారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలు వ్యాపార సముదాయాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక రాఖీ దుకాణాలు,స్వీట్ దుకాణాల వద్ద మహిళల రద్దీ కనిపించింది.



## చెట్లకే రాఖీ కట్టి వృక్ష బంధన్ జరిపిన వన ప్రేమి

### నర్సంపేటలోని శాంతి వనంలో గోకా రామస్వామి వినూత్న కార్యక్రమం

**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** రక్షా బంధన్ పండుగను వినూత్న రీతిలో జరిపి నర్సంపేట పట్టణానికి చెందిన వన ప్రేమి గోకా రామస్వామి అందరి దృష్టిని ఆకర్షించారు. పట్టణంలోని శాంతి వనం లో ఆయన వృక్షాలకే రాఖీలు కట్టి, వృక్ష బంధన్ పేరుతో ఓ గొప్ప సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన చెట్లపై తనకున్న ప్రేమను మరోసారి చాటి చెప్పారు.మనిషికి నిరంతర రక్షణ కల్పించేది చెట్లే ఈ సందర్భంగా గోకా రామస్వామి మాట్లాడుతూ, అన్నదమ్ములకు రాఖీ కడితే వారు మనకు రక్షణ కల్పిస్తారు. కానీ, పుట్టినప్పటి నుంచి మనం పీల్చే గాలి, ఉండే నీడ, మనం ఉపయోగించే వస్తువులన్నీ చెట్ల నుంచే వస్తాయి. మనిషికి నిరంతరం రక్షణ కల్పించేది చెట్లే. వాటిని రక్షించుకుంటేనే మనం సంతోషంగా ఉంటాం అని అన్నారు. అన్నదమ్ములు లేని పిల్లలను ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించి, వారి చేత చెట్లకు రాఖీలు కట్టించారు. పిల్లలతో కలిసి ఆయన చెట్ల మధ్య సంతోషంగా గడిపారు. గతంలో జైలులో ఉన్న అక్క చెల్లెలు లేని ఖైదీల మనసు మార్చడానికి వారిచే రాఖీలు కట్టించిన రామస్వామి, ఇప్పుడు చెట్లకు రాఖీలు కట్టి తనలోని పర్యావరణ ప్రేమని చాటారు. ఆయన ఈ వినూత్న కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి, మొగిలిచర్ల రాముతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.



## భద్రాచలం మొబైల్ కోర్టుకు రెగ్యులర్ మెజిస్ట్రేట్ నియామకాన్ని డిమాండ్ చేసిన న్యాయవాదులు.

**భద్రాచలం/ అక్షిత న్యూస్.** భద్రాచలం మొబైల్ కోర్టులో రెగ్యులర్ మెజిస్ట్రేట్ లేకపోవడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ టు ది గవర్నమెంట్ , సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పరిధిలో ఉన్న మొబైల్ కోర్టుకు సరిపడా సిబ్బంది, బడ్జెట్‌తో పాటు రెగ్యులర్ మెజిస్ట్రేట్‌ను నియమించాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదనపై స్పందిస్తూ, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని, రెగ్యులర్ మెజిస్ట్రేట్ నియామకం, బడ్జెట్ కేటాయింపు కోసం చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎల్ యు జిల్లా అధ్యక్షుడు ఎం.వి. ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, భద్రాచలం యూనిట్ అధ్యక్షుడు బండారు అరుణ్ చంద్, ప్రధాన కార్యదర్శి పాయం రవివర్మ, కమిటీ సభ్యులు పేరాల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పేరాల నాగరాజు, పామరాజు తిరుమలరావు, ఎం.వి. రమణ, కోర్స కృష్ణార్జునరావు, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్షుడు తెల్లబోయిన రమేష్, సభ్యుడు అరికెల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 09, అక్షిత న్యూస్:** రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని బాల్ భవన్ లో చిన్నారులతో కలెక్టర్ రాఖీ కట్టించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చిన్నారులు బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలన్నారు. ఏమైనా సమస్య లు ఉంటే తెలియజేయా లన్నారు. మరో రెండు నెలల్లో నూతన చిల్డ్రన్స్ హోమ్ పూర్తవుతుందన్నారు.

## రక్షా బంధన్ వేడుకలో ఎమ్మెల్యే మాధవరెడ్డి,రంజిత్ రెడ్డికి రాఖీ కట్టిన బక్కి కవిత అశోక్





**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,మరియు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డికి నెక్కొండ మండల మాజీ జడ్పీటీసీ బక్కి కవిత అశోక్ రాఖీ కట్టారు.ఈ ఆత్మీయ కార్యక్రమం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగింది.ఈ సందర్భంగా బక్కి కవిత అశోక్ మాట్లాడుతూ, న్నదమ్ముల అనుబంధానికి ప్రతీక అయిన ఈ పండుగ రోజున తన అన్నలుగా భావించే మాధవరెడ్డి,రంజిత్ రెడ్డిలకు రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.నియోజకవర్గ ప్రజల కోసం,ముఖ్యంగా మహిళల రక్షణ మరియు అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ పవిత్రమైన బంధంతో వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నిండుగా ఉండాలని మనసారా ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రాఖీ సంబురాలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రక్షాబంధన్ సంబురాలు శనివారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులలో బాలికలు తమ తరగతి బాలుర ముంజేతికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి తమ ఆత్మీయతను చాటుకున్నారు.సోదర ప్రేమకు ప్రతీక గా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను పాఠశాలలో ప్రతి తరగతిలో హుషారుగా నిర్వహిం చారు. విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందిం చడానికి నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడు తూ పాఠశాల విద్యార్థుల్లో సహోదర భావాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహించా



మని తెలిపారు. పురాణాల కాలం నుండి రక్షాబంధన్ ఉత్సవాలకు మన దేశంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏ దేశంలోనూ లేని వేడుకలు అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములు నిత్యం రక్షణ కల్పించ డానికి శ్రేయస్సును ఆకాంక్షించడానికి ఉత్సవాలు జరుపుకునే సాంప్రదాయం ప్రతి ఒక్కరిని ప్రభావి తం చేస్తుందని తెలిపారు.అమ్మ పదంలోని 'అ' నాన్న పదంలోని 'న్న' కలిసి అన్నగా తమ సోదరీమణులకు నిత్యం రక్షణ కవచంగా నిలుస్తున్న సాంప్రదాయ సంబంధ బాంధవ్యాలు మన సమాజం విలువను దశదిశలా చాటి చెప్తున్నాయని పేర్కొన్నారు.ఈ రక్షాబంధన్ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నెక్కొండలో ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వత హాల్టింగ్ అవసరం

**పెండ్యాల హరిప్రసాద్ విజ్ఞప్తి**







**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** వరంగల్ జిల్లాలోని నెక్కొండ రైల్వే స్టేషన్‌లో ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వత హాల్టింగ్ కల్పించాలని వరంగల్ జిల్లా డిసిసి కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ రైల్వే అధికారులను కోరారు. శనివారం నెక్కొండ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.శనివారం రైలు నెక్కొండలో ఆగడం వల్ల వేలాది మంది ప్రయాణికులకు ప్రయాణ సౌకర్యం లభించిందని ఆయన తెలిపారు. దాదాపు 500 మంది ప్రయాణికులు రైలు ఎక్కగా, 1000 మందికి పైగా దిగారు. ఈ విషయం నెక్కొండలో రైలు ఆపడం ఎంత అవసరమో స్పష్టంగా చూపిస్తోందని హరిప్రసాద్ అన్నారు.ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, శాతవాహన, చార్మినార్, నవజీవన్, పద్మావతి, గౌతమి వంటి ముఖ్యమైన రైళ్లను కూడా నెక్కొండలో ఆపడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజల అవసరాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా హరిప్రసాద్ స్పష్టం చేశారు.

## యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



**శాలిగౌరారం ఆగస్టు 9 అక్షిత న్యూస్ :** శాలిగౌరారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం బొల్లికొండ గణేష్ యాదవ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మిత్రులు అందరూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి యంపిటీసి,జెడ్పిటిసి, సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాల్సిన భాద్యత యువజన కాంగ్రెస్ నాయకుల మీద ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోల్దాస్ నరేష్, పార్టీ జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య, పార్టీ నాయకులు చింత దనుంజయ్య, పెరుమాండ్ల నరేష్, షేక్ ఇబ్రహీం,మొగుల్ల శ్రీను, నూక కిషోర్ యాదవ్, పెండెల వినయ్, వేముల భరత్, కుంభం సందీప్, బొల్లికొండ సందీప్,కర్రె నరేష్,గుదె సతీష్,పడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

## దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో అన్నదానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవ భక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించారు.ఖమ్మం నగరంలోని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అధ్యక్షుడు కిషోర్ బాబు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా పలు దేవాలయాల్లో మహేష్ బాబు పేరు మీద పూజలు చేసి బాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుళ్లను వేడుకున్నారు. అనంతరం మహేష్ బాబు పుట్టినరోజు కేకును కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు – దమయంతి ఆధ్వర్యంలో 3 టౌన్ లో మహిళ లకు ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో కిషోర్ బాబు పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సమక్షంలో మహేష్ బాబు జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9 తారీకు మాకు పండుగ రోజు ఈరోజు కోసం మేమంతా ఎదురు చూస్తామని జిల్లా వ్యాప్తంగా అభిమానులు అందరు కూడా మహేష్ బాబు పుట్టినరోజుని పండుగ లాగా జరుపుకుంటూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని తెలిపారు.దీనికి ప్రధానంగా మా ఘట్టమనేని కుటుంబమే కారణమని అన్నారు. మహేష్ బాబు ఇప్పటివరకు సుమారు 3500 మంది పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించినారని ఎక్కడ వారి దానగుణం చెప్పుకోవడం జరగలేదని వారు చేసే దాన ధర్మాల్లో మేము చేసేది చాలా చిన్నదే అయినప్పటికీ వారి బాటలో ప్రయాణిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు జరుపుకుంటూ పోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మునగాల బాలు సత్తుపల్లి నుంచి కే వెంకటేశ్వరరావు ఖమ్మం నగర గౌరవ అధ్యక్షులు నాగర్జునపు బ్రహ్మం పులిపాటి సంపత్ గౌతమ్ బుర్రి మోహన్ రావు ఎన్ వెంకన్న జి సుధాకర్ చింతమల్ల గురుమూర్తి ఏనుగు మహేష్ బ్రహ్మం ఊటుకూరి కృష్ణ వి వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అనుబంధాలకు గుర్తుగా రక్షాబంధన్ వేడుకలు



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో తెలంగాణ ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్,పాలకుర్తి నాగరాజు సోదరి పాలకుర్తి సవిత సోదరులకు శనివారం రక్షాబంధన్ వేడుకలలో పాల్గొని రక్షాబంధన్ కట్టి అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం అన్ని సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం. ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగిన.. అల్లరి చేస్తూ గడిపిన.. కష్టాల్లో తోడుగా నిలిచిన సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్ని కోరుకుంటుంది.అని సోదరి పాలకుర్తి సవిత సోదరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో గౌడ సంఘం అధ్యక్షులు పాలకుర్తి వీరయ్య, పాలకుర్తి సుజాత , గుర్రం నందకిషోర్ పాల్గొన్నారు.

# అనుబంధాలకు రక్ష... ఆత్మీయతను పెంచే గొప్ప పండుగ రాఖీ

## మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండుగ

## మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



**దుబ్బాక అక్షింత ప్రతినిధి :** సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయతా అనుబంధం పెంచేది ఈ రాఖీ పండుగ అని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఆడపడుచులు ఫరూక్ హుస్సేన్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరుడు, సోదరి మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగే రాఖీ అని అన్నారు. తెలంగాణలో కుల మతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని అన్నారు. ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పతనం గుర్తు వస్తుందన్నారు.

బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని, దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది మంజూరు, మాజీ ఉప సర్పంచ్ సత్తవ్వ, వెంకటవ్వ, మానస, శ్యామల, అక్షయ, భాగ్యశ్రీ, నర్సవ్వ, మానస, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం టేకుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సపావట్ శంకర్ –పద్మ ల కూతురు శ్రీ దివ్య – తులసి గోపాల కృష్ణుడు ( ఆంధ్ర ప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం) వివాహం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలంమంచి దాంపత్యంతో సుఖంగా జీవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అంతకు ముందు ఉదయం రాఖీ పౌర్ణమి వేడుకలలో భాగంగా సోదరి తో రాఖీ కట్టించుకుని ఆశీర్వాదం తీసుకుని ఆనందోత్సాహా లతో గడిపారు. ఈ రాఖీ పౌర్ణమి రోజున అక్క తమ్ముళ్లు అన్నా చెల్లెలు ఎక్కడ ఉన్నా తమ సోదరులకు రాఖీలు కట్టడం వలన తమ బంధం మరింత బలపడే అవకాశం ఉందని జీవితంలో కొన్ని సందర్భాల్లో జరిగే పొరపాట్లను కూడా సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని నిజమైన బంధానికి రాఖి గుర్తుగా నిలిచిపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెల్లెలు సైదమ్మ కుటుంబ సభ్యులు మహేష్ బాబు ధనలక్ష్మి కవిత బానోతు నరసింహ నాయక్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు.సిసిటివి కెమెరాల విస్తరణ ట్రాఫిక్ సమస్య సంఘటన సమయంలో ప్రతిస్పందన జరిమానాల వసూలు ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

## ఘనంగా బీజేపీ నేత జన్మదిన వేడుకలు



**నిడమనూరు, అక్షిత న్యూస్ :** నిడమనూరు మండలంలోని వేంపాడు స్టేజి వద్ద శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలను మన్నెం రంజిత్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రంజిత్ యాదవ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్న ప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమంలో మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్, యాదవ ఉద్యోగ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, కడియం సైదులు, వినీల్ రెడ్డి, శ్రవణ్, అనిల్, సతీష్ గౌడ్, క్రాంతి, శీను, నవీన్, సతీష్, మురళి, రాజు, ప్రభాకర్ , మహేష్, గోవర్ధన్, శంకర్, ప్రసాద్ రావు, సైదులు, ఉపేందర్, పండు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## అన్న చెల్లెల అనుబంధాలకు గుర్తుగా రాఖీ రక్షాబంధన్ వేడుకలు



**తిరుమలగిరి ,అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మీ లాల్ నాయక్ పద్మ సోదరి బానోతు విజయ, రోజా రాఖీ రక్షాబంధన్ వేడుకలలో పాల్గొని రక్షాబంధన్ కట్టి అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్ని సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం. ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగిన.. అల్లరి చేస్తూ గడిపిన.. కష్టాల్లో తోడుగా నిలిచిన సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్ని కోరుకుంటుంది.అని చెల్లెలు విజయ, రోజా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయలతో అన్న చెల్లెల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖి పౌర్ణమి సందర్భంగా మండల ప్రజలందరికీ అక్కాచెల్లెళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభదినం రోజున అందరి ఇళ్ళలో ఆనందం ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ధరావతు పద్మ, సచిన్, మంగమ్మ, చరణ్, అఖిల్ పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో పాఠశాలలో
# విద్యార్థుల మాక్ ఎన్నికలు

### రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థుల మాక్ ఎన్నికలు,రాఖీ వేడుకలలో పాల్గొన్న జిల్లా మహిళ ప్రాంగనాధికారిణి వేల్పుల విజేత

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించుటకు నిర్వహించిన మాక్ ఎన్నికలకు ముఖ్య అతిధిలుగా జిల్లా మహిళ ప్రాంగనాధికారిణి వేల్పుల విజేత ఖమ్మం నగర కార్పోరేటర్ కొత్తపల్లి నీరజ విచ్చేసి స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు కొండా క్రిష్ణవేణి తో పాటు రాఖీ వేడుకలలో పాల్గొనడంతో పాటు విద్యార్థి ఎన్నికలను ప్రారంభించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి మాక్ ఎన్నికల నిర్వహణ అధికారులను మరియు యాజమాన్యాన్ని అభినందించారు.విద్యార్థి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మహిళ ప్రాంగనాధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్‌ను శ్రీనగర్‌లో స్థాపించి నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత విలువైనదో తెలియజేస్తూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరుస్తూ కొండా శ్రీధర్‌రావు విద్యార్థుల పట్ల చూపిస్తున్న ముందు చూపును అభినందిస్తూ విద్యార్థులు ఉన్నత పౌరులుగా భావిభారత నిర్మాతలుగా ఎదుగుతారని కాంక్షిస్తూ పోటిలో ఉన్న విద్యార్థి నాయకులకు అభినందనలు ఆశీస్సులు తెలియజేస్తూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి మాక్ ఎన్నికలలో విద్యార్థులకు ఈవియంలతో ఎన్నికలు నిర్వహించడాన్ని అభినందించారు.




కార్పోరేటర్ కొత్తపల్లి నీరజ విద్యార్థి మాక్ ఎన్నికల ముగింపు వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మంచి అలవాట్లను క్రమశిక్షణతో కూడిన ప్రజాస్వామిక విలువలను అలవర్చుకొని ఐక్యమత్యంతో ఎదగాలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించి వారిలోని నాయకత్వ లక్షణాలను వెలికితీస్తూ వారి శక్తి సామర్థ్యాలను గుర్తించడం గొప్ప పని అంటూ వీరే రేపటి భారతదేశ పాలకులుగా ఉంటూ దేశాభివృద్ధిలో ఉన్నతమైన పాత్రను పోషిస్తారంటూ విద్యార్థి నాయకులుగా పోటీ చేసిన వారందరికి అభినందనలు తెలియజేసారు. మాక్ ఎన్నికలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానాలను పరిచయం చేస్తూ వారిలో ఎన్నికల పట్ల అవగాహనను ప్రత్యక్ష అనుభూతిని కలిగిస్తూ ప్రజాస్వామిక విలువలను నాయకత్వ లక్షణాలను మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమసమాజాన్ని నిర్మించటమే ధ్యేయంగా కృషిచేస్తున్నామని తెలియజేస్తూ ఎన్నికలలో విద్యార్థి నాయకులుగా పోటీలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. రాఖీ పండుగ సందర్భంగా చిన్నారులు



తమ స్నేహితులకు రాఖీలను కట్టి ప్రేమాభిమానాలను పంచుకుంటూ సోదరభావాన్ని పెంపొందించడం సంతోషమంటూ అందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ కొండా క్రిష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిదశ నుండే పిల్లలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజ దేశాభివృద్ధిలో కీలకమైన వ్యక్తులుగా ఎదగాలని తెలియజేస్తూ అందుకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ నాణ్యమైన విద్యతోపాటు విలువలతో కూడిన విద్యకు మంచి వేదికగా ఉంటుందని విద్యార్థుల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా పనిచేస్తుందని తెలియజేస్తూ విజేతలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు.విద్యార్థి మాక్ ఎన్నికలలో స్కూల్ విద్యార్థి నాయకులుగా ఎస్పియల్ డియస్పియల్ క్లాసు వారిగా సిపియల్ విద్యార్థులు ఎన్నిక కావడం జరిగినది. స్కూల్ విద్యార్థులు విద్యార్థి మాక్ ఎన్నికల గురించి మాట్లాడుతూ ఈ మాక్ ఎన్నికల ప్రక్రియ జాతీయ ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడిరదని మాలో ఆత్మవిశ్వాసాన్ని నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా చేసినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు కి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులతో రాఖీ కట్టి
# హెల్మెట్లు కానుక ఇచ్చినరాపోలు నవీన్ కుమార్

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.** స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ నందు చిన్నారుల తో వాహన దారులకు రాఖి కట్టి చేతికి గులాబీ అందించి, వారికి గిఫ్ట్ గా హెల్మెట్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ... తల మరియు హృదయానికి బహుమతి రాఖీ అని, భారతదేశంలో ప్రతిరోజూ 400 మందికి పైగా రైడర్లు రోడ్లపై మరణిస్తున్నారని, రోడ్డు భద్రతను ప్రోత్సహించడానికి రాఖీ సంప్రదాయాన్ని తిరిగి వ్రాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు నాలుగు వందల మంది ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మన సోదరుల భద్రత కోసం చేతులు కలుపుదాం అని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమం లో పెద్దలు ఒంటెద్దు పిచ్చిరెడ్డి , లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామ, రాం సైదుల, షేక్ ఇంతియాజ్, జిల్లా అధ్యక్షులు



చిలక రాజు శ్రీను, షేక్ నాగుల్ మీరా, సామజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున, జింకల భాస్కర్, సారెడ్డి సుబ్బారెడ్డి, కనుకు జోసెఫ్, రాపోలు ఫిలిప్ అభిగయెల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యం చేస్తున్న వ్యక్తిని హెచ్చరించిన ఏఈ

### కోర్టు ఆదేశాలతో మీటర్లు తొగిస్తే వైర్లు తగిలించిన ప్రబుద్ధుడు.

భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి. పినపాక మండలం ఏడూర్ల బయ్యారంలో అనుమతులు లేకుండా బేకరీ నడుపుతున్న ఓ వ్యక్తి అది చాలదన్నట్లు విద్యుత్ చౌర్యానికి పాలడుతున్నాడు. హై కోర్టు ఆదేశాలతో నిన్న ఉదయం విద్యుత్ అధికారులు బేకరీ నడుపుతున్న ఇంట్లోని మూడు మీటర్లను తొలగించారు. కానీ సాయత్రానికే కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి ఆ అనధికార బేకరి యజమాని పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి వైర్లను తగిలించి సరఫరాను పునరుద్ధరించుకున్నాడు. ఈ విషయమై ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో మండల విద్యుత్ ఏఈ స్పందించి సదరు వ్యక్తి తగిలించిన వైర్లను తొలగించి, మరోసారి వైర్లను తగిలిస్తే కేసు నమోదు చేస్తామని ఘాటుగా హెచ్చరించినట్లు సమాచారం. కాగా ఇప్పటికే ఆ అనధికార బేకరీని మూసివేయాలని పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇచ్చినా బేఖాతరు చేయడంతో మండల పరిషత్ అధికారులు బేకరీని మూసివేసి సీల్ వేశారు. కానీ ఒక్క రోజు గడవకముందే సదరు వ్యక్తి అధికారులు వేసిన సీలు తొలగించి దర్జాగా తిరుగుతున్నాడు. ఒక్క మండల పరిషత్ అధికారులను, విద్యుత్ అధికారులను మాత్రమే కాక సదరు వ్యక్తి పోలీసులను సైతం లెక్క





చేయడం లేదని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సదరు వ్యక్తి అద్దెకు ఉంటానని ఇంట్లో మకాం వేసి ఆ ఇంటి యజమానికే తెలియకుండా బేకరి ప్రారంభించడమే కాకుండా ఆ ఇల్లు నాదే అంటూ ఆక్రమించుకున్నాడని, అందుకే ఇంటి యాజమానులు మండల పరిషత్ అధికారులకు, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆ ఇంటికి సీలు వేసి, మీటర్లు తొలగించినట్లు తెలుస్తుంది. కానీ అతడు మాత్రం అధికారులను కోర్టు ఆదేశాలను సైతం లెక్క చేయకుండా తిరుగుతున్నాడు. పంచాయతీ అధికారులు ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనుకున్నప్పటీ ఇంకా చేయలేదని, ఇప్పుడు విద్యుత్ చౌర్యం కేసు అయినా నమోదు చేస్తారా లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారా అని స్థానికులు మాట్లాడుకుంటున్నారు.

## రైతు భీమా పథకం దరఖాస్తులకు మంగళవారం చివరి గడువు

### అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట అక్షిత ప్రతినిధి రైతు భీమా పథకం కింద కొత్తగా నమోదు చేసుకోవడానికి, అలాగే పాత దరఖాస్తుల్లో మార్పులు చేసుకోవడానికి చివరి గడువు మంగళవారం, ఆగస్టు 12 అని నెక్కొండ వ్యవసాయ కార్యాలయం ప్రకటించింది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. రైతులకు అవసరమైన పత్రాలు2025, జూన్ 5వ తేదీ నాటికి పట్టా పాస్ పుస్తకం కలిగి ఉండి, 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు అర్హులు.అప్లికేషన్ ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, మరియు నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలి.

ఈ పత్రాలను పూర్తి చేసి, మంగళవారం, ఆగస్టు 12 లోపు నెక్కొండ వ్యవసాయ కార్యాలయంలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని కోరారు. ఇదివరకే ఈ పథకంలో నమోదైన రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా రైతులకు రూ. 5 లక్షల బీమా వర్తిస్తుంది. నెక్కొండ వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది

## వైభవంగా ఉపాకర్మ కార్యక్రమం..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి శ్రీ లక్ష్మీ గణపతి బ్రాహ్మణ సంఘం చందానగర్ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకుని ఉపాకర్మ కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి కీర్తి ఎస్టేట్స్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ వేదోక్త ఉపాకర్మ కార్యక్రమాన్ని 50 మంది వరకు హాజరయ్యారు. పది మంది నూతనంగా ఉపనయనం పూర్తి చేసుకున్న వటువులకు ముంజి విడుపు కార్యక్రమంతో పాటు మరో 40 మంది బ్రాహ్మణులు వేదోక్త ప్రకారంగా నూతన యజ్ఞోపవీతధారణను నిర్వహించారు. వేద పండితుడు, ఘనాపాటిహరి సీతారామ మూర్తి వేదమంత్రాలతో హెూమం, పూర్ణాతి వంటి క్రియలతో ఈ ఉపాకర్మ క్రతువును శాస్త్రబద్ధంగాపూర్తి చేయించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వేద విజ్ఞానాన్ని , సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు అందించేందుకు అందరూ కృషి చేయాలని, స్వీయ నియమ నిబంధనలను తూచా తప్పకుండా ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్యామలరావు, కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి శశిభూషణ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ కి రాఖీ కట్టిన అనూష మహేశ్ యాదవ్..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. సోదరసోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మసిదుబండ బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ ని కలసి రక్షా బంధన్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అనూష మహేశ్ యాదవ్ రవికుమార్ యాదవ్ కు రాఖీ కట్టి మిఠాయి తినిపించడం జరిగింది. అలాగే నేను మీకు రక్ష మీరు నాకు రక్ష మనం దేశానికి ధర్మానికి రక్షా అని తెలిపే రక్షా బంధన్ విశిష్టత ను గురించి ఈ సందర్భంగా తెలియజేశారు.

## టీజేఏ పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లుకాస్ నియామకం




### నియామక పత్రాలు అందజేసిన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా కమిటీ

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి. తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ)రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు, సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా శనివారం పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లూకాస్ లను నియమిస్తూ, టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ పాలకీడు, నేరేడుచర్ల మండలాలలో టీజేఏ జర్నలిస్ట్ యూనియన్ ను బలోపేతం కోసం త్వరితగతిన మండల కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు. యూనియన్ కి సహకరిస్తూ, యూనియన్ సమావేశాలకు హాజరవుతూ,జర్నలిస్టుల హక్కుల సాధన సంక్షేమం కోసం పనిచేయాలన్నారు.అనంతరం టి.జే.ఏ పాలకీడు మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా,నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పాశం లూకాస్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో టీజేఏ పాలకీడు, నేరేడుచర్ల మండల అధ్యక్షులుగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీకి, అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్,టీ జే ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ యం ఆర్ ఘోరీ ల కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ పాల్గొన్నారు.

## వసతి గృహంలో రాఖీ సంబరాలు



**మిర్యాలగూడ, ఆగస్టు 9 అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల వసతిగృహంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, తెలంగాణ మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, మాల మహానాడు నియోజకవర్గ నాయకులు తాళ్లపల్లి రమేష్, ఎమ్మార్పిఎస్ నాయకులు మిడతపల్లి సత్యం, గిరిజన నాయకులు ధనావత్ అశోక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్‌కు రాఖీ కట్టిన దామరచర్ల టీజీటీడబ్ల్యూఆర్ఎస్ విద్యార్థినిలు



**మిర్యాలగూడ/దామరచర్ల, ఆగస్టు 9 అక్షిత ప్రతినిధి :** మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం ఘనంగా రక్షాబంధన్ వేడుకల్లో చిన్నారులతో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గడిపారు. పాఠశాలలో శంకర్ నాయక్ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని విద్యార్థినిలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినిలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థుల సమస్యలను తెలుసుకుని ఆర్ఓ ఇప్పిస్తానన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీకి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువతో సత్కరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు గాజుల శీను, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## భీంరెడ్డి నరసింహారెడ్డి (ఎస్సారెస్పీ) కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలి

**సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం**




**నాగారం అక్షిత న్యూస్ :-** భీంరెడ్డి నరసింహారెడ్డి (ఎస్సారెస్పీ) కాలువ నీటిని వెంటనే విడుదల చేసి, తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ,(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంట పొలాల నీళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి భీంరెడ్డి నరసింహారెడ్డి (ఎస్సారెస్పీ) కాలువ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు గుడిపురి వెంకటేశ్వర్లు, కడియం కుమార్, దేవరకొండ యాదగిరి, కందె బిక్షం, తంగెళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఓట్ల తొలగింపు

**అడ్డదారుల్లో ఎన్నికల్లో గెలవాలనే బిజెపి కుట్రలు**

**సిఇసిపై ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మద్దతివ్వాలి**

**డిసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**




**మిర్యాలగూడ, ఆగస్టు 9 అక్షిత ప్రతినిధి :** కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనకు ప్రజాస్వామ్య వాదులు మద్దతు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ కోరారు. శనివారం ఆయనింట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డిదారిన ఎలా ఎన్నికలు గెలవాలి, ఎలా రాష్ట్ర ప్రభుత్వాలను పాడగొట్టాలనే ఆలోచన తప్ప బిజెపి ప్రజా సంక్షేమం కోసం పని చేయదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను జాబితాల నుండి తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిసి ప్రధానిగా రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించెందుకు ఆమోదం తెలపకపోవడం విచారకరమన్నారు. రిజర్వేషన్ విషయంలో బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా బురద పూస్తున్నారని, మానుకోవాలని మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాలి కాంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహాబూబ్అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రూ, నాగరాజ్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రీ యజ్ఞం

**ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది**





**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:** అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ ఆధ్వ ర్యంలో కొండమల్లేపల్లి లో శనివారం గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన ఈ గాయత్రీ ఐదు కుండలీల యజ్ఞ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల పద్మశాలి సంఘం నాయకులు యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని చేపట్టా రు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయ పురోహితులు ఆ లయ కమిటీ సభ్యులు మాట్లా డారు.ధర్మాన్ని మనం రక్షిస్తే ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. రాఖీ పౌర్ణమి రోజు శనివారం గాయత్రీ యజ్ఞాన నిర్వహించడం శుభ పరిణా మం అన్నారు. ప్రతి నెలలో పౌర్ణమి రోజు శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర ఆలయంలో గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహి స్తామన్నారు.లోకా సమస్త సుఖినోభవంతు అని ప్రతిరోజు పూజించేది హిందువులు మాత్రమేనని హిందూ ధర్మం చాలా గొప్పది అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సత్ప్రవర్తన, భక్తి భావాన్ని నేర్పించాలన్నారు. భగవద్గీత గ్రంథాన్ని పఠనం చేయించాల ని సూచించారు. ఆలయాలలో జరిగేటటువంటి భక్తి కార్యక్ర మాలలో తమ వంతుగాహిం దువులందరూ పాల్గొనాల న్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు భూమని బాలరాజు ఆధ్వర్యంలో శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, ఏవైసి ప్రెసిడెంట్ కర్ర సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూమని బాలరాజ్ పట్టణ అధ్యక్షులతో కలిసి ఘనంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అందె నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి గడప గడపకు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత మనందరం తీసుకోవాలని, దేశంలో బిజెపి ఈసీ లు రెండు కుమ్మక్కై కర్ణాటకలో మహాదేవపుర లో, 100250, ఓట్లు మాయమయ్యాయని, మహారాష్ట్రలో సింగిల్ బెడ్ రూమ్ ఇంట్లో 42 ఓట్లు ఉన్నాయి, 0 ఇంటి నెంబర్తో వందల ఓట్లు ఉన్నాయి , ప్రజలు నిజం తెలుసుకోకుండా ఉండడానికి ఈ రోజు ఎన్నికల సంఘం తన వెబ్ సైట్ ని మూసివేసిందని, దేశంలో ఓట్ల దొంగతనం చేసిన బిజెపిని త్వరలోనే గద్దె దించుదమని, మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కంకణం కట్టుకు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారావత్ సుమన్, బియ్య, మహేష్, నీలం సన్నీ, బుడిగె రమేష్, చింతల మల్లేశం, వినీత్ బాబు, సాగర్ గౌడ్, రమేష్, రాకేష్, భాను,అశోక్ నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.